

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 218 | శుక్రవారం 24 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల : 05



## మాకే అధికారం ఉంటే సస్పెండ్ చేసేవాళ్లం

- ఐఏఎస్ అహ్మద్‌బాబుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- ఐఏఎస్ అధికారి అహ్మద్‌బాబుపై ఏపీ హైకోర్టు సీరియస్
- ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వకపోవడంపై ఆగ్రహం
- ఉద్యోగుల జీవితాలతో ఎలా ఆడుకుంటారని వ్యాఖ్య
- ప్రభుత్వం, సీఎస్ ఏం చేస్తున్నారని ప్రశ్నించిన న్యాయస్థానం

**అమరావతి**

ఐఏఎస్ అధికారి, రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్ అహ్మద్ బాబుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాగద్వేషాలు ఉన్న వ్యక్తి ఐఏఎస్ అధికారిగా కొనసాగడానికి వీల్లేదని ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర పన్నుల విభాగం ప్రధాన కమిషనర్‌గా ఉన్న ఆయనపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపిన ధర్మాసనం పరిపాలనలో ఆయన అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా తప్పుబట్టింది. - మిగతా3లో

### ఉత్తరాంధ్రలో ప్రతిరోజూ పెట్టుబడుల

# పండుగే

- నాడు కూల్చివేతలు.. నేడు అభివృద్ధి పరుగులు
- రూ.5,400 కోట్లతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ పెట్టుబడులు
- అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా మారుస్తాం
- విద్యుత్ భారాన్ని భరిస్తున్నాం... విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తున్నాం
- రాంబిల్లిలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్‌కు చెందిన రెండు ప్లాంట్లకు సీఎం చంద్రబాబు భూమిపూజ



**అనకాపల్లి**

వైసీపీ హయాంలో కూల్చివేతలు ఉంటే కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం జెడ్ చింతువలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థకు చెందిన రెండు ప్లాంట్ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడు గరువారం భూమిపూజ నిర్వహించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రజలపై విద్యుత్ భారాన్ని వేయకుండా... ఆ భారాన్ని ప్రభుత్వం భరిస్తోందని... అలాగే విద్యుత్ ఛార్జీలను తగ్గించేందుకు కషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. జాతి నిర్మాణంలో భాగంగా రెన్యూవబుల్ - మిగతా3లో



## ట్రంప్ రిపోర్ట్‌ను చూశాం దాన్ని అక్కడే వదిలేస్తున్నాం

- భారత్‌ను కించపరిచే వీడియో రిపోర్ట్‌పై కేంద్రం రియాక్షన్
- అమెరికాతో సమతూకమైన, ఉమ్మడి ప్రయోజనకర ట్రేడ్ డీల్
- ఇరుదేశాల ఆందోళనలు, ప్రాధాన్యాలపై చర్చ
- విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్



## భారతీయులకు బిగ్ రిలీఫ్ ఇచ్చిన ఫ్రాన్స్


- ఇండియన్స్‌కు ట్రాన్సిట్ వీసా ఎత్తివేత
- ఇండియన్స్‌కు గుడ్ న్యూస్ చెప్పిన ఫ్రాన్స్
- ఇక నుంచి ఫ్రాన్స్ ప్రధాన భూభాగం గుండా ప్రయాణించే భారత పౌరులకు ఎయిర్‌పోర్ట్ ట్రాన్సిట్ వీసా అవసరం లేదు
- ఇండియాలోని ఫ్రాన్స్ రాయబార కార్యాలయం వెల్లడి

## ఝాల్ ముర్రీ ఘాటు టీఎంసీకి తగిలింది



- మే 4న స్వీట్లు పంచుతాం: మోదీ
- బంగాల్‌లో బీజేపీ విజయం సాధిస్తుందని ప్రధాని మోదీ ధీమా
- టీఎంసీ చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తూ, మహా జంగిల్ రాజ్‌ను ప్రోత్సహిస్తోందని ఆరోపణలు
- ఈసారి అనేక జిల్లాల్లో టీఎంసీ ఖాతా కూడా తెరవదు: మోదీ జోస్యం

## మేధావుల అభిప్రాయాలను గౌరవిస్తాం



- వాట్సప్ యూనివర్సిటీ సమాచారం తీసుకోం
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది సభ్యుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు
- మహిళలకు ఆలయ ప్రవేశం కల్పిస్తూ సుప్రీం కోర్టు తీర్పు

## హోర్ముజ్‌లో మందుపాతరలు అమర్చే నౌకల్ని పేల్చేయండి

- సిబ్బందిని చంపండి.. ట్రంప్ ఆదేశం
- మా మైన్ స్వీపర్స్ హోర్ముజ్‌లోని మైన్స్ తొలగిస్తున్నారు
- ఈ పని మూడురెట్లు వేగంతో కొనసాగుతుంది'
- హోర్ముజ్ వద్ద అమర్చిన మైన్స్‌ను తొలగించే ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతోందని స్పష్టం




## ఏపీలో 'ర్యాంప్' అమలు శెభాష్




- హర్షం వ్యక్తం చేసిన ప్రపంచ బ్యాంక్ ప్రతినిధుల బృందం
- ప్రపంచ బ్యాంక్ బందం రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ఫలితాల ఆధారిత విధానాన్ని మెచ్చుకుంది
- ర్యాంప్ కింద సాధించిన పురోగతిపై వారు సంతప్తి వ్యక్తం చేయడంతో పాటు ఈ కార్యక్రమాల అమలులో ఏపీ అగ్రగామిగా ఉంది
- ఏపీ ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సంబంధాల, సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో ర్యాంప్ (రైసింగ్ అండ్ అసెలెరేటింగ్ ఎంఎస్ఎంఈ ఫెర్‌ఫార్మెన్స్) కార్యక్ర మం అమలు తీరును సమీక్షించేందుకు ప్రపంచ బ్యాంక్ ప్రతినిధుల బృందం, భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ అధికారులు రాష్ట్రంలో పర్యటిస్తోంది. ఈ నేపథ్యంలోనే వీరు గురువారం మంగళగిరిలోని ఏపీ ఎంస్ఎంఈ డవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏపీ ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సంబంధాల, సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈఓ మిస్టర్ విశ్వ మనోహరన్‌తో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో మంత్రి - మిగతా3లో



## ఉత్తరాఖండ్‌లోని ఘోర ప్రమాదం

- 300మీటర్ల లోతైన లోయలో పడిన వాహనం
- 8 మంది మృతి
- వాహనంలో 10 మంది ఉన్నట్లు సమాచారం
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం పుష్కర్ సింగ్ దామీ

### ఆంధ్రప్రదేశ్‌లో డ్రగ్స్ నియంత్రణకు

# కఠిన చర్యలు

- నార్కోటిక్స్ కోఆర్డినేషన్' మొదటి త్రైమాసిక సమావేశం
- గంజాయి, మాదకద్రవ్యాల వినియోగంపై తీవ్ర చర్యలు
- నిర్మూలనకు సీఎస్ ఆదేశాలు



**అమరావతి**

2026 సంవత్సరానికి సంబంధించిన 'నార్కోటిక్స్ కోఆర్డినేష న్' మొదటి త్రైమాసిక సమావేశం ఏపీ సచివాలయంలో సీఎస్ సాయి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సీఎస్ సాయి ప్రసాద్ అధికారులతో మాట్లాడుతూ మాదకద్రవ్యాలు కేవలం ఒకటి లేదా రెండు శాఖల సమస్యలు కాదని, ఇవి సమగ్రంగా ఒక సామాజిక సమస్యగా మారా యని, అందుకే వీటిని నియంత్రించేందుకు - మిగతా3లో

# ఆంధ్రప్రదేశ్‌లో డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు

-మొదటిపేజీ తరువాయి

అన్ని శాఖలు సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల వ్యాప్తిని అడ్డుకునేందుకు కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో 'ఈగల్ చీఫ్' ఐజీ రవికృష్ణ మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 54,416 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని 2,153 కేసులు నమోదు చేశామని, 5,548 మందిని అరెస్టు చేశామని, 917 వాహనాలను జప్తు చేశామని అన్నారు. ఈ చర్యలు రాష్ట్రంలో గంజాయి వ్యాప్తిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు.

టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్‌కు వెయ్యికి పైగా కాల్స్

మార్చి 2025 వరకు పునరావాస కార్యక్రమంలో భాగంగా 1972 టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్‌కు 16,078 కాల్స్ వచ్చాయని, వీటిలో 863 కాల్స్ చీణూా (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్) సంబంధిత అంశాలకు సంబంధించినవని, వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ హెల్ప్‌లైన్ ద్వారా మాదకద్రవ్యాల సమస్యపై ప్రజల నుంచి సమగ్రమైన ఫీడ్‌బ్యాక్, సహాయ అభ్యర్థనలు అందుతూ ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

మాదక ద్రవ్యాల నుంచి యువతను తప్పించే ప్రయత్నం

గంజాయి - మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాన్ని నియంత్రించడం పెను సవాల్?గా మారిందని, సరైన వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నారని, ఇది పెద్ద సమస్యగా ఉందని సీఎస్? అన్నారు. . దీనిని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉందని సీఎస్? అన్నారు.



మాదకద్రవ్యాల వ్యాప్తి, వినియోగం సామాజిక ఆరోగ్యానికి యువత భవిష్యత్తుకు ఆర్థిక వ్యవస్థకు తీవ్ర హానికరమని, ఈ విషయంలో సంబంధిత అన్ని శాఖల సహకారం ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గంజాయి మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అడ్డుకునేందుకు కఠినమైన విధానాలు అమలు చేయనుంది. వాటికి సంబంధించిన చర్యలపై నిరంతరం సమీక్షిస్తూ మరింత కఠినంగా ముందడుగు వేయనుందని సీఎస్ పేర్కొన్నారు.

# పిఠాపురంలోనే ఎందుకు అలా...

**కాకినాడ :** పిఠాపురం లో టీడీపీ , జనసేన పార్టీ నాయకుల మధ్య నేడు మరోసారి భగ్గుమనే రేంజ్ లో గొడవలు చెలరేగాయి. పాడా మీటింగ్ కి హాజరు అయ్యేందుకు ఇరు పార్టీ నాయకులకు సంబంధించిన ముఖ్య నేతలు , కార్యకర్తలు హాజరయ్యారు. అయితే ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కొన్ని ఫ్లెక్సీలలో కేవలం పవన్ కళ్యాణ్ ఫోటోలు మాత్రమే ఉండడం , సీఎం చంద్రబాబు ఫోటోలు లేకపోవడం తో , ఇదేంటి అని అధికారులను వర్మ మరియు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ప్రశ్నించారు. అక్కడి నుండి మొదలైన గొడవ తారా స్థాయికి చేరుకుంది. గతం లో వైసీపీ పార్టీ నుండి పిఠాపురం నియోజగవర్గం ఎమ్మెల్యే గా పని చేసిన పెండెం దొరబాబు , ఇప్పుడు జనసేన పార్టీ లోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. పెండెం దొరబాబు కి వర్మ కి మధ్య లో పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే రేంజ్ గొడవలు ఎప్పటి నుండో ఉన్నాయి.ఇక నేడు వీళ్లిద్దరు ఈ గొడవలో ఒకరిని ఒకరు తారాస పడడంతో మాటకు మాట పెరిగింది. పెండెం దొరబాబు అయితే నేరుగా వర్మ ని కొట్టేందుకు ముందుకు దూసుకొని వెళ్ళిపోయాడు. దీంతో అక్కడ ఇరు వర్గాల మధ్య తీవ్రమైన ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పెండెం దొరబాబు పై వర్మ ఒక రేంజ్ లో ఫైర్ అయ్యాడు. ఈ ప్రాంతానికి ఎమ్మెల్యే గా ఉన్నంత కాలం మట్టిని దోచుకున్నాడని, చెరువులను తవ్వేశాడని, అతని పై 150 కోట్ల రూపాయిల అవినీతి ఆరోపణలు ఉన్నాయని , కూటమి అధికారం లో ఉంది కాబట్టి , ఎక్కడ తన అవినీతిని బయటకు తీసుకొస్తారని భయం తోనే ఆయన జనసేన పార్టీలో దూరాడు అంటూ మండిపడ్డాడు. పవన్ కళ్యాణ్ గారిని గెలిపించుకోవడం కోసం మేము ఎంతో కష్టపడి పని చేశాము , కానీ ఈ పెండెం దొరబాబు పవన్ కళ్యాణ్ ని ఓడించడం కోసం కోట్లు ఖర్చుపెట్టాడు , అందుకు నా దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయి అంటూ చెప్పుకొచ్చాడు .ప్రైవేట్ కార్యక్రమాల్లో వాళ్ళు ఎవరి ఫోటోలు పెట్టుకున్నా అభ్యంతరం లేదని , కానీ ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం గారి ఫోటోలు లేకపోతే ఎలా ?, అధికారులను ప్రశ్నిస్తే తప్పు అయిపోయింది క్షమించండి అంటూ ఆ ఫ్లెక్సీని తొలగించారు , నిజంగా తప్పు జరగకపోతే అతను క్షమాపణలు చెప్పాల్సిన అవసరం ఏంటని వర్మ నిలదీశాడు. ఇది మొదటిసారి జరగడం కాదని , పది సార్లు జరిగిందని , అసలు పిఠాపురం నియోజగవర్గం లో సీఎం గారి ఫోటో పడడం లేదని , ఆయన ఫోటో పడకపోతే చంద్రబాబు నాయుడు గారైన ఊరుకుంటాడేమో కానీ , మేము అసలు ఊరుకోమని , ఎందుకంటే ఆయన మా నాయకుడని , 22 ఏళ్ళ నుండి కలిసి పని చేస్తున్నాము అంటూ చెప్పుకొచ్చాడు. ఇంకా ఆయన ఏమి మాట్లాడాడో ఈ క్రింది వీడియో లో చూడండి.



**పిఠాపురంలో టీడీపీ లబ జనసేన**

టీడీపీ నేత వర్మ, జనసేన నేత పెండెం దొరబాబు మధ్య ఫ్లెక్సీ వివాదం

ఫ్లెక్సీలో చంద్రబాబు ఫోటో లేకపోవడంపై టీడీపీ నేత వర్మ తీవ్ర ఆగ్రహం

ఈ విషయంలో వర్మతో వాగ్వాదానికి దిగిన జనసేన నేత తుమ్మలబాబు

తర్వాత వాగ్వాదం ముదరడంతో వర్మపైకి దూసుకెళ్లిన జనసేన నేత పెండెం

టీడీపీ-జనసేన నేతల మధ్య, ఫ్లెక్సీల వార్

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో కూటమి రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. గతంలోనే పలుమార్లు విభేదాలు పొడసూపిన టీడీపీ-జనసేన నేతల మధ్య, తాజాగా ఫ్లెక్సీల విషయంలో తలెత్తిన వివాదం తోపులాట వరకు దారితీసింది. పిఠాపురంలో ఏర్పాటు చేసిన ఒక ఫ్లెక్సీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో లేకపోవడంపై టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ధర్మాన్ని పాటించకుండా సీఎం ఫోటో లేకుండా ఫ్లెక్సీలు ఎలా వేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో స్థానిక జనసేన నేతలతో ఆయన వాగ్వాదానికి దిగారు. వర్మ వ్యాఖ్యలపై జనసేన నేత తుమ్మల బాబు గట్టిగా స్పందించారు. మాట మాట పెరగడంతో అక్కడే ఉన్న జనసేన కీలక నేత, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఒక్కసారిగా వర్మపైకి దూసుకెళ్లారు. నేతల మధ్య వాగ్వాదం జరుగుతుండగానే ఇరు పార్టీల కార్యకర్తలు ఒకరినొకరు తోసుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చూస్తుండగానే తోపులాట పెరగడంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దారు.కార్యకర్తలను చెదరగొట్టి నేతలను శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అయితే, పిఠాపురం గడ్డపై పవన్ కళ్యాణ్ గెలుపు కోసం అంతా కలిసి పనిచేశామని, కానీ ఇప్పుడు చిన్న చిన్న విషయాలకే ఇలాంటి గొడవలు రావడం కార్యకర్తల్లో ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా కూటమి పాలన సాగుతుంటే, పిఠాపురంలో మాత్రం నేతల మధ్య ఆధిపత్య పోరు తగ్గడం లేదు. ఫ్లెక్సీ వివాదం సాకుతో బయటపడ్డ ఈ విభేదాలు అధిష్టానం వరకు వెళ్లే అవకాశం ఉంది. ఈ ఘటనపై అటు చంద్రబాబు, ఇటు పవన్ కళ్యాణ్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# వైసీపీ కిం కర్తవ్యం

**విజయవాడ :** ప్రస్తుతం దేశంలో డీలిమిటేషన్ ప్రక్రియ మీద రాజకీయ చర్చ సాగుతోంది. అధికార ఎన్డీయే తీసుకున్న విధానం పట్ల ఇండియా కూటమిలో తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాలు అయితే తమ సీట్లు పెద్ద ఎత్తున తగ్గి రాజకీయంగా అభివృద్ధి పరంగా ఇబ్బంది అవుతుందని కూడా ఆందోళన చెందుతున్నాయి. దక్షిణాదిలోనే ఎక్కువగా ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. అయితే ఇందులో ఇండియా కూటమిలో ఉన్న డీఎంకే లాంటివి పూర్తిగా యాంటీ స్టాండ్ తీసుకుంటే అన్నా డీఎంకే జేడీఎస్, టీడీపీ జనసేన వంటివి జై కొడుతున్నాయి. అయితే చిత్రంగా తటస్థంగా ఉన్న వైసీపీ మాత్రం డీలిమిటేషన్ మీద కేంద్రం అనుసరిస్తున్న విధానానికి అనుకూలంగా స్పందిస్తోంది. అదే సమయంలో తెలంగాణాలో ఉన్న మరో ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ అయితే బిల్లు స్వరూప స్వభావాలను చూసి మాత్రమే ఏ సంగతీ చెబుతామని అంటోంది: దేశంలో కొత్తగా సీట్లు పెరిగితే మంచిదే కదా ఎంత మంది యువతకు కొత్త వారికి అవకాశాలు వస్తాయని వైసీపీ అంటోంది. అంతే కాదు చిన్న నియోజకవర్గాల వల్ల అభివృద్ధి కూడా సాగుతుందని చెబుతోంది. కేంద్ర ప్రభుత్వం అసెంబ్లీ పార్లమెంట్ సీట్ల పునర్ విభజన చేసే విధానం పట్ల సంతృప్తిగా ఉన్నామని ఆ పార్టీ నేత సజ్జల రామక్రిష్ణారెడ్డి ప్రకటించడం విశేషం. నిజం చెప్పాలీ అంటే ప్రాంతీయ పార్టీల పట్టుని దెబ్బ తీసే విధంగా డీలిమిటేషన్ ప్రక్రియ ఉండబోతోంది అని అంతా అంటున్న నేపధ్యం ఉంది. స్టాలిన్ విజయ్ వంటి ప్రాంతీయ పార్టీల నేతలు వ్యతిరేకిస్తూ వైసీపీ ఓకే చెప్పడమే అసలైన ట్విస్ట్ ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అయితే డీలిమిటేషన్ మీద ఆచీ తూచీ స్పందించారు. కేంద్రం ప్రవేశపెడుతున్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము మద్దతు ఇస్తున్నట్లుగా ప్రకటించిన బీఆర్ఎస్ డీలిమిటేషన్ విషయంలో మాత్రం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించడం విశేషం. డీలిమిటేషన్ బిల్లులో పేర్కొన్న అంశాలు అన్నీ చూసిన మీదటనే పార్టీ ఒక నిర్ణయం తీసుకుంటుందని కేసీఆర్ చెప్పడం విశేషం. సహేతుకంగా డిమాండ్ఇదిలా ఉంటే ప్రస్తుతం 543 ఎంపీలు దేశంలో ఉంటే సౌత్ స్టేట్స్ నుంచి 24 శాతం మంది ఎంపీల ప్రాతినిధ్యం ఉంది. ఆ శాతం తగ్గకుండా 50 శాతం సీట్లు పెంచాలని బీఆర్ఎస్ కోరుతోంది. అది కూడా 2011 జనాభా లెక్కల ప్రకారం అయితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని బీఆర్ ఎస్ అంటోంది. మొత్తం మీద డీలిమిటేషన్ విషయంలో బీఆర్ ఎస్ నిర్మాణాత్మకంగానే వ్యవహరించాలని చూస్తోంది. అలాగే ప్రాంతీయ పరమైన అవసరాలను పరిగణనలోకి తీసుకుంటోంది. వైసీపీ మాత్రం ఎన్డీయేకు ఔట్ రేట్ గా మద్దతు ఇవ్వడమే చర్చనీయాంశంగా ఉంది.



## ఉత్తరాంధ్రలో ప్రతిరోజూ పెట్టుబడుల పండుగే

-మొదటిపేజీ తరువాయి

ఎనర్జీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని సీఎం చెప్పారు. రూ.5,400 కోట్లతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ రాంబిల్లి పెట్టుబడులు పెట్టనుంది. సోలార్ ఇంగాట్--వేఫర్ తయారీ యూనిట్, హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ పవర్ ప్రాజెక్టు పనులకు సీఎం చంద్రబాబు భూమి పూజ చేశారు. రూ.4,200 కోట్లతో 6.5 గిగావాట్ల సోలార్ ఇంగాట్--వేఫర్ తయారీ యూనిట్, రూ.1200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ పవర్ ప్రాజెక్టును రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఈ రెండు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 2100 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. భూమిపూజ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."అనకాపల్లి జిల్లా భారీ పెట్టుబడులతో అభివద్ధిని ఆకర్షిస్తోంది. పెట్టుబడుల్లో ఈ జిల్లా భారత్‌లోనే అగ్రస్థానానికి చేరుతుంది. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. ఇప్పుడు రూ.5,400 కోట్ల పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ సంస్థ 6.5 గిగావాట్ల ఇన్ గాట్ సోలార్ వేఫర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రంగారెడ్డి జిల్లా వెనుకబడిన ప్రాంతం. కానీ ఇప్పుడు ఆ జిల్లానే అత్యంత సంపద కలిగిన ప్రాంతంగా మారింది. విశాఖ సమీపంలోని అనకాపల్లి మరో రంగారెడ్డి జిల్లాగా తయారవుతుంది. కేంద్ర మాజీమంత్రి యశ్వంత్ సిన్హా కుమారుడు సుమంత్ సిన్హా ఈ సోలార్ వేఫర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వేగంగా అభివద్ధి చెందుతున్న రంగాన్ని ఎంచుకుని వ్యాపారం మొదలు పెట్టారు... ఇప్పుడు పెట్టుబడులు పెట్టడానికి ఏపీని ఎంచుకున్నారు. రెన్యూ ఎనర్జీ కేంద్ర కార్యాలయాన్ని కూడా ఇక్కడే ఏర్పాటు చేయాలని ఆ సంస్థను కోరుతున్నాను. రెన్యూ ఎనర్జీనే కాదు... జాతీయ అంతర్జాతీయ సంస్థలను ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానిస్తున్నాం. ఏపీలో పెట్టుబడులు పెడితే సురక్షితంగా ఉంటాయి. ఏపీ అభివద్ధిలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నా. గడచిన 22 నెలల్లో 802 ఎంఓయూలు చేసుకున్నాం... వాటిపై నిరంతరం సంప్రదింపులు చేస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అనుమతులు ఇస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ద్వారా సుపరిపాలన అందిస్తున్నాం. 2019--24 మధ్య పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు భయపడ్డారు. వేధింపులు, అవినీతి పెద్ద ఎత్తున జరిగింది. 2024లో మీరు వేసిన ఒక్క ఓటుతో ప్రజల్లో అభద్రత, ఆందోళనను తొలగించాం. ఎన్డీఏ బ్రాండ్‌తో ఏపీలో విశ్వాసం తిరిగి వచ్చింది. పరిశ్రమలకు, పెట్టుబడులకు భరోసా వచ్చింది. "పేదల ప్రయోజనాల కోసమే ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలకు సుపరిపాలన అందేలా చర్యలు తీసుకుంటున్నాం. విద్యుత్ రంగం సహా వివిధ వ్యవస్థల్లో గత ప్రభుత్వ తప్పిదాలు సరి చేస్తున్నాం. 2019--24లో పీపీఏలు రద్దు చేసి, నిర్వహణా లోపంతో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ వ్యవస్థను ధ్వంసం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణంతో రాష్ట్ర దశాదిశ మారుతుంది. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. విశాఖ సహా 9 జిల్లాలు, అమరావతి కేంద్రంగా పశ్చిమగోదావరి నుంచి ప్రకాశం వరకూ, తిరుపతి కేంద్రంగా రాయలసీమ అంతటా వివిధ రీజియన్లుగా అభివద్ధి చేస్తాం. 2047 స్వర్ణాంధ్రతో హెల్తీ వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం"అని ముఖ్యమంత్రి వెల్లడించారు. హత్యలు చేస్తారు... సాక్షుల్ని బెదిరిస్తారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఛైర్మన్ సుమంత్ సిన్హా, జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో 'ర్యాంప్' అమలు శెభాష్

-మొదటిపేజీ తరువాయి

కొండపల్లి ర్యాంప్ ప్రోగ్రామ్ ద్వారా రాష్ట్రంలో ఎంఎస్ఎంఈ లను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటన్న చర్యలను వివరించారు. ఎంఎస్ఎంఈ అభివద్ధిలో ఫార్మలైజేషన్ (క్రమబద్ధీకరణ), మార్కెట్ లింకేజీలు, డిజిటల్ గవర్నెన్స్ గురించి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రైజ్' ప్రోగ్రామ్, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయుటకు కావల్సిన చర్యలను తీసుకున్నట్టు మంత్రి తెలిపారు. ప్రపంచ బ్యాంక్ బందం రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ఫలితాల ఆధారిత విధానాన్ని మెచ్చుకుంది. ర్యాంప్ కింద సాధించిన పురోగతిపై వారు సంతప్తి వ్యక్తం చేయడంతో పాటు ఈ కార్యక్రమాల అమలులో ఏపీ అగ్రగామిగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ర్యాంప్ భారత ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ అంకిత పాండే, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు ఆదర్శ్ కుమార్, హర్‌ఈ?ష ఝుంజారియా, భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రతినిధులు డాక్టర్ మిలన్ శర్మ, డాక్టర్ అతుల్ ఇనామ్దార్, ఎంఎస్ఎంఈ నుంచి డాక్టర్ శంకర్‌ప్రసాద్ పాల్గొన్నారు.

## 'మాకే అధికారం ఉంటే సస్పెండ్ చేసేవాళ్లం'

-మొదటిపేజీ తరువాయి

ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయస్థానం ఈ ఘాటు వ్యాఖ్యలు చేసింది. పన్ను వసూళ్లలో అక్రమాలకు పాల్పడుతున్నారని, ఉద్యోగుల పదోన్నతులకు అడ్డుపడుతూ వారిని వేధిస్తున్నారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన హైకోర్టు "మాకే గనుక అధికారం ఉంటే ఈ క్షణమే అహ్మద్ బాబును సస్పెండ్ చేసేవాళ్లం" అని పేర్కొంది.

**పదోన్నతుల ఫైళ్లను తొక్కేస్తారా**

బీపీసీ సమావేశం నిర్వహించినా పదోన్నతులు కల్పించకుండా ఏడాది పొడవునా ఫైళ్లను తన వద్దే అట్టిపెట్టుకోవడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉద్యోగుల జీవితాలతో ఆడుకుంటారా చట్టం అన్నా, కోర్టు ఉత్తర్వులు అన్నా మీకు అహ్మద్? బాబుకు గౌరవం లేదా అని ప్రశ్నించింది. పన్నుల వసూల్లో ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చారని ఆరోపణలు ఆయనపై ఉన్నాయని ఈ నేపథ్యంలో దీనిపై సమగ్ర విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆధారాలు ఉంటే సదరు అధికారిని డిస్మిస్ చేయాలని ఆదేశాలు ఇస్తామని హైకోర్టు హెచ్చరించింది. ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం: అహ్మద్ బాబు ఇలా ఇష్టారీతిన వ్యవహరిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన కార్యదర్శి (జూ) ఏం చేస్తున్నారని న్యాయస్థానం సూటిగా ప్రశ్నించింది. ఇన్ని ఆరోపణలు వస్తున్నా ఆయన్ను ఇంకా అదే కీలక పోస్టులో ఎలా కొనసాగిస్తున్నారని ఇలాంటి అధికారులను వెంటనే 'లూప్ లైన్'లోకి పంపాలని కోర్టు అభిప్రాయపడింది. పిటిషనర్ వినతిపై సీఎస్ ఏం చర్యలు తీసుకున్నారో తమ ముందు ఉంచాలని అడ్వొకేట్ జనరల్?కు న్యాయస్థానం సూచించింది. తదుపరి విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది.

## 20వ తేదీ దాటేసింది

## కర్ణాటకలో ఉద్యోగుల జీతాలు ఇల్లే

**బెంగళూరు :** ఎన్నికల్లో గెలిచేందుకు పార్టీలన్నీ ఇప్పుడు ఉచితాల బాటపట్టాయి. రాష్ట్ర ఆదాయంపై అంచనా లేకుండా నోటికి వచ్చిన హామీలన్నీ ఇచ్చేస్తున్నాయి. దీంతో ప్రజలు కూడా ఉచితాలకు ఆశపడి ఓట్లు వేస్తున్నారు. కానీ, గెలిచాక పరిస్థితి మారుతోంది. ఉచితాల కోసం పాలకులు ప్రజలపై భారం వేస్తున్నారు. అభివృద్ధికి డబ్బులు ఉండడం లేదు. చివరకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి. తాజాగా కర్ణాటక ప్రభుత్వ ఉద్యోగులు ఏప్రిల్ 18 వరకు వేతనాలు పొందకపోవడంతో విస్తృత అసంతృప్తి వ్యక్తం చేసుకుంటున్నారు. రాష్ట్రంలో 6.4 లక్షల మంది ఉద్యోగులు వివిధ శాఖల్లో పనిచేస్తున్నారు. వీరిలో కొంతమందికి 9, 10 తేదీల్లో చెల్లింపులు జరిగినప్పటికీ, మిగిలిన 5 లక్షల మందికి 19వ తేదీ వరకు డబ్బు చేరలేదు. నెల చివరి వారంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగడంతో ఉద్యోగులు కార్యాలయాలు, మీడియా, సోషల్ మీడియా ద్వారా ఆగ్రహాన్ని తెలియజేస్తున్నారు. బెంగళూరు, మైసూరు వంటి నగరాల్లో పెద్ద ఎత్తున ఫిర్యాదులు వినిపిస్తున్నాయి.వేతనాల ఆలస్యానికి ముఖ్య కారణం ప్రభుత్వం వచ్చిన డబ్బులన్నీ ఉచిత విద్య, ఆరోగ్యం, రైస్?బియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలకు కేటాయించడమే. 2025?26 బడ్జెట్‌లో రెవెన్యూ డెఫిసిట్ రూ.50 వేల కోట్లు దాటింది. జీఎస్టీ, ఆదాయాల పన్నుల సేకరణ తగ్గడం, మౌసం ప్రభావంతో వ్యవసాయ ఆదాయాలు పడిపోవడంతో ఖజానా ఖాళీ అయింది. ఫలితంగా, జీతాలు, పెన్షన్లు ఆలస్యమయ్యాయి. ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి, కేంద్రం నుంచి ప్రత్యేక రుణాలు కోరుతోంది.తెలంగాణలో బీఆర్ఎస్ హయాంలో 2023లో 15?20 రోజులు వేతనాలు ఆలస్యమయ్యాయి. కారణాలు ఉచిత పథకాలు, ఆర్థిక ఒత్తిడి. కర్ణాటకలోనూ ఇదే జరుగుతోంది. గతేడాది డిసెంబర్‌లో కూడా ఇలాంటి సమస్య వచ్చింది.

# పులివెందుల ప్రాంతానికి ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇచ్చిన పాపాన పోయారా?

- మీ హయాంలో ఏ రోజైనా డ్రిప్ మెటీరియల్ సక్రమంగా అందించారా?
- రైతుల గురించి మాట్లడే అర్హత ఎంపీ అవినాష్ రెడ్డికి లేదు ?
- మాట్లాడేముందు వాస్తవాలు తెలుసుకోవాలి
- పులివెందుల టీడీపీ ఇంచార్జ్
- బీటెక్ రవి



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 23

రైతుల గురించి మాట్లడే అర్హత ఎంపీ అవినాష్ రెడ్డికిలేదని,మాట్లాడేముందు వాస్తవాలు తెలుసుకోవాలని పులివెందుల టీడీపీ ఇంచార్జ్బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బి టెక్ రవి మాట్లాడుతూ ముఖ్యంగా కొంతమంది రైతులను వేసుకొని అవినాష్ రెడ్డి ఆర్డీఓ ఆఫీస్ దగ్గర మాట్లాడిన మాటలకు కొంత వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని మీ ముందుకు వచ్చాను. ఒకసారి మీరు కూడా ఆలోచన చేయండి, గతంలో 2019-24 మధ్య వాళ్లే అధికారంలో ఉన్నారు, వాళ్ళేముఖ్యమంత్రిగా కూడా ఉన్నారు. వాళ్ల హయాంలో మన పులివెందుల ప్రాంతానికి అదనంగా ఒక్క ఎకరాకైనా నీళ్లు ఏమన్నా ఇచ్చిన పాపాన పోయారా వీళ్లు? మళ్లీ వీళ్లు రైతుల గురించి మాట్లాడుతున్నారు. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజైనా డ్రిప్ మెటీరియల్ సక్రమంగా ఏమన్నా అందించారా రైతులకు? మళ్ళీ సాక్షాత్తూ ఎంపీ చంద్రబాబు నాయుడు 300 కోట్ల బకాయిలు పెట్టాడు కాబట్టి మేము డ్రిప్ఇవ్వలేకపోతున్నామని చెప్పినాడు. ఏం రైతుల కోసం ఒక 300 కోట్లు అప్పుడుండే ప్రభుత్వం మీరు కట్టలేదా మరి? ఇవన్నీ పోనీ, ఇప్పుడు ప్రధాన సమస్య గురించి మాట్లాడదాం ఇప్పుడు మీ దగ్గరికి ఆ ప్రాంత రైతులంతా వచ్చినారు. సరే ఎవరో గానీ నల్లపురెడ్డిపల్లె, నల్లగొండవారిపల్లె, ఎర్రబల్లి కొత్తపల్లె ఈ ప్రాంత రైతులంతా ఎవరూ రాలేదేం? అక్కడ ఉండే సమస్యను గుర్తించి మేము కొంత సమయాన్ని, కొంత డబ్బును ఖర్చు పెట్టి ఆ ప్రాంత రైతులకు ఎన్నో ఏళ్ల నుంచి వాళ్లు కోరుకుంటున్న ఆ వాటర్ వచ్చేట్టుగా చేసి ఈరోజు ఆ ప్రాంత రైతులంతా సుభిక్షంగా ఉన్నారు. దానికి కారణం ఎవరు? తెలుగుదేశం పార్టీ మేము కాదా? అంటే రైతులకు మాకు చిత్తశుద్ధి ఉంది, రైతులకు ఏ రకంగా ఎప్పుడు ఏం చేయాలనేది మాకు తెలుసు కాబట్టి మేము ఆపనివిజయవంతంగా చేసినాం. ఇక ఇప్పుడు ఈ విషయానికి వస్తే పులివెందుల ప్రాంతంలో ఉండే మొత్తం మోటార్లు అన్నింటినీ గనక ఏకకాలంలో గనక రన్ చేయగలిగితే మీరు అడిగినట్టు అన్ని ప్రాంతాలకు ఏకకాలంలో నీళ్లు ఇవ్వొచ్చు. కానీ ఇప్పుడు పరిస్థితి ఏందంటే అక్కడ అధికారులు ప్రయారిటీ బేసిస్ మీద ఏ ప్రాంతానికి ఎక్కువ ఇప్పుడు వాటర్ అవసరముందో గుర్తించి, ఒక మోటారు రిపేర్ అయిన స్థానంలో ఇంకో ప్రాంతం నుంచి మోటార్లు పెట్టి చేసి వాళ్ల అవసరాలు పడుతూ ఎవరికి అత్యంత అవసరమో వాళ్లకు ఇస్తారు, ప్రయారిటీ బేసిస్ మీద ఇస్తారు. మీరు అడిగినట్లు అందరికీ ఇవ్వాలంటే ఏకకాలంలో చేయాలి అన్ని మోటార్లు. ఇంతవరకు మన స్కీమ్స్ పులివెందుల ప్రాంతంలో అప్పై చేసినప్పటి నుంచి ఇంతవరకు ఎప్పుడు కూడా అట్లా ఏకకాలంలో ఒకటే సారి చేయలేదు. దానికి సవాలక్ష ప్రాబ్లమ్స్ ఉన్నాయి, పవర్ కన్జంప్షన్ కావచ్చు, మోటార్లు కాలిపోయినా వస్తుంటాయి. కాబట్టి ఆ క్రమంలో ఇప్పుడు ఈ సమస్యను అయితే గుర్తించినారు. లింగాల మండలంలో ఉండే ఈ కొమ్మనూతల, తాతిరెడ్డిపల్లె, మురారి చింతల ఆ ఏరియాకంతా నీళ్లు మీరైతే ఏదైతే అడిగారో ఆ వారం రోజుల లోపల మీకు సమస్య సార్టౌట్ చేసి నీళ్లు అందించే కార్యక్రమం మేము తప్పకుండా చేపడతా ఉన్నాం.?మీరు ఎంపీగా ఉన్నారు కాబట్టి ఈ ప్రాంతానికి మన ఇప్పట్లకు గానీ, మబ్బుచింతలపల్లెకు గానీ శాంక్షన్ అయిన, ఇప్పట్లలో రెండు మోటార్లు, మబ్బుచింతలపల్లెలో మూడు మోటార్లు శాంక్షన్ అయిన మోటార్లను కలుసపాడుకు, ఉప్పలూరుకు తరలించారు మీ హయాంలోనే. ఎందుకు మీరు అన్నిటికీ ఎంపీగా ఉన్నారు కాబట్టి అక్కడ ప్రజలు అడిగితే వాళ్ల కోసం నీ పులివెందుల ప్రాంతానికి నువ్వు అన్యాయం చేసినావు. ఆ మోటార్లను నువ్వు ఎందుకు నీ అనుమతితో అధికారులు తరలించాల్సి వచ్చిన పరిస్థితి ఎందుకు వచ్చిందో కూడా మీరు చెప్పాలి. రెండోది ఈ మెయింటెనెన్స్కు దీనికంతా మీరు 22లో ఒక జీవో పాస్ చేసి ఒక కోటి 70 లక్షలు అంచనా వేసి చేశారు, అది కూడా మీ నిర్వాకమే. మీకు కొంత ముందుచూపు ఉండాలి. ఎందుకంటే ఇప్పుడు అరటి వైపు అందరూ వెళున్నారు కావచ్చు లేని సాకు కూడా కొత్తగా సాగు అనేది అంతా వస్తా ఉంది. ఇదంతా మీకు ముందుచూపు లేక ఒక కోటి 70 లక్షలు ఎస్టిమేట్ వేస్తే అది ఈరోజు నాలుగు కోట్లకు చేరింది. మీరు అడిగినట్టు అన్ని మోటార్లు ఏకకాలంలో చేయాలంటే దానికి రిపేరు నాలుగు కోట్లు అవుతా ఉంది. ఆ సమస్యకు కారణం ఎవరు అది కూడా మీరే.?కానీ ఇవన్నీ కూడా గుర్తించి మేము చేస్తా ఉన్నాం. కానీ మీరు మాట్లాడితే మా సొంత డబ్బులతో ఖర్చు పెడతాం అంటే తెలుగుదేశం నాయకుల అనుమతి కావాలని అన్నారు. ఎవరో చెప్పు ఏ అధికారి నీతో మాట్లాడాడో, ఆ అధికారి మీద తక్షణమే చర్యలు తీసుకుంటాం. ఏదైనా ఒక మంచి పని ఎవరైనా చేస్తా అంటే ఎవరినైనా అప్రిషియేట్ చేస్తాం తప్ప దానికి మా అనుమతులు గానీ అవసరం లేదు. ఇదే అంకాలమ్మ గూడూరులో ఒక 15 లక్షల రూపాయలు రైతులు ఇబ్బంది పడితే నా సొంత డబ్బు ఇచ్చినా నేను కూడా. ఆ 15 లక్షలు కట్టేదానికే నాకు తల ప్రాణం తోకకు వచ్చింది. మీరు మాట్లాడితే సొంత డబ్బులు వేసి ఇస్తాం, సొంతం అన్నారు ఎక్కడ ఎక్కడే కట్టారు? అరటికి పోయినప్పుడు ఏదో కోటి రూపాయలు ఇస్తాం అని చెప్పి అది కొంత ఇచ్చి ఇంకా చానా మందికి ఇంకా ఇవ్వలే. ఇక దారుణమైన విషయం ఏందంటే దేవస్థానం తరపున, ఎండోమెంట్ తరపున దొండ్ల వాగు అనే గ్రామానికి 70 లక్షలు శాంక్షన్ అయి వస్తే కూడా మీరు ప్రెస్టీజ్కు పోయి అది కూడా రిటర్న్ చేస్తాం మేము 70 లక్షలు కడతాం మా సొంత డబ్బు కడతాం అంటారు. ఎక్కడి నుంచి వస్తుంది ఈ డబ్బు అంతా? 2019-24 కన్నా ముందు ఏంది మీ పరిస్థితి ఇప్పుడు ఏంది మీ పరిస్థితి? మొత్తం ప్రజలను రక్తం పీల్చినట్టు పీల్చి సంపాదించినారు డబ్బు అంతా. అంతకుముందు మీ కుటుంబ పరిస్థితి ఏంది మీ ఆర్థిక పరిస్థితులు ఇంకా దాని జోలికి నేను పోదలుచుకోలేదు. అంత అక్రమ సంపాదన ఉంది కాబట్టి మీరు కొవ్వు పట్టి విర్రవీగుతూ ఈ రకంగా మాట్లాడుతారు. మాట్లాడితే సొంత డబ్బులు కడతాం సొంత డబ్బులు కట్టు. నాలుగు కోట్లు అవుతా ఉంది నిజంగా ఆ షర్మిలమ్మ చెప్పినట్టు ఆ గొడ్డలితో రక్తం పారించినట్టు కాకుండా నువ్వు గనక నీ డబ్బు ఖర్చు పెట్టి రైతులకు నీళ్లు గనక అందించి నీళ్లు పారించు మేము మనస్ఫూర్తిగా నిన్ను అభినందిస్తాం. ఏదైనా మంచి పని చేసినప్పుడు ఎవరినైనా తప్పకుండా అభినందిస్తాం. నిజంగా మా ప్రభుత్వానికి చేతకాక మేము గనక సకాలంలో అందించలేకపోతే... ఎవరైతే ఈ రైతు సోదరులంతా వచ్చినారో వాళ్లందరికీ ఒకటే విన్నపం, ఒక వారంలోగా మీ సమస్యను తప్పకుండా పరిష్కారం చేసే బాధ్యత మేము తీసుకొని ముందు ఎక్కడ అత్యంత అవసరం ఉంది తర్వాత ఇంకా నెక్స్ట్ స్టేజ్ భూమాయపల్లె ఆ ప్రాంతాలకు పోయి మొత్తం మా రైతు సోదరులను సుభిక్షంగా ఉంచేదానికి కృషి చేస్తామని తెలియజేస్తున్నాను.

# శిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు

- ప్రత్యేక అలంకారంలో సాయినాధుడు
- ఆలయ అభివృద్ధికి సహకరించండి



పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 23

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.

## ఆలయ అభివృద్ధికి సహకరించండి

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘన సన్మానం
- విద్యాధికారి టి.ఎన్.వెంకటేశ్వర్లు





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్ 23:

పులివెందుల పట్టణంలోనివై.ఎస్.వి.ఆర్.ఎం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ (ఐపిఈ మార్చ్ 2026) పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించే కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.జిల్లా స్థాయిలో ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన వారితో పాటు, తరగతి వారీగా అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులను ఈ సందర్భంగా గౌరవించారు.ఈ కార్యక్రమానికి కడప జిల్లా విద్యాధికారి టి.ఎన్.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా విచ్చేశారు.విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఇదే స్ఫూర్తితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అలాగే విద్యార్థుల విజయానికి కృషి చేసిన అధ్యాపకులను కూడా ఆయన అభినందించారు. జిల్లా స్థాయిలో టాప్ మార్కులు సాధించిన ఎస్ .హలీమా సాదియా,ఎమ్.ప్రసన్న,వై.శైలజ, ఎ.చైతన్య,ఆర్.సునీత,సి.రెడ్డి మందన అనే ఆరుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున మొత్తం రూ. 60,000/- నగదు బహుమతిని అందించారు. తరగతి వారీగా ప్రతిభ చూపిన మిగిలిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 15,000 చొప్పున మొత్తం రూ. 75,000/- నగదు పురస్కారాలను డివిఈఓ చేతుల మీదుగా పంపిణీ చేశారు.?కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో రాణించడం గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులందరూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎస్.సి.ఓబయ్య, వై.నాగేంద్రమ్మ,ఎ. సుధాకర్ రెడ్డి,పి.శ్రీదేవి,వై.రామచంద్రారెడ్డి,ఎం.బాలకృష్ణయ్య, ఎం.రామసుబ్బయ్య, టీ.రామయ్య, జి.సత్యవతి, సి.సరళాలమ్మ, కే.జయశ్రీ,ఆర్.సునీత మరియు గెస్ట్ లెక్చరర్ కే.విద్యావతి తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకాలపై సమీక్షించండి, సమస్యలు పరిష్కరించండి

- నిర్లక్ష్య ధోరణి వీడండి, నిరసనలతో కనువిప్పు కలిగిస్తాం
- జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి డిమాండ్





పులివెందుల కదిలించే వార్త ఏప్రిల్23

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని లింగాల మరియు వేముల మండల పరిధిలోగల ఎత్తిపోతల పథకాలపై నీటి పారుదల శాఖ అధికారులు సమీక్షలు నిర్వహించి సమస్యలు పరిష్కరిం చాలని లేనిపక్షంలో నిరసనలతో కనువిప్పు కలిగి స్తామని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అధికారులకు హితవు పలికారు. లింగాల మరియు వేముల మండల పరిధిలో ఎత్తిపోతల పథకాలు అత్యంత అసమర్థతతో నిర్వహణ కారణంగా ఆ ప్రాంత రైతాంగం సాగునీటికి మరియు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనల మేరకు ఆయా మండలాల రైతాంగంతో వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇరిగేషన్ కార్యాలయానికి వెళ్లి అధికారులతో చర్చించి, జిల్లా కలెక్టర్ కి ఫోన్ ద్వారా వివరించే ప్రయత్నం చేశారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి మరియు సతీష్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో 10 టిఎంసిల నీటి నిల్వ ఉన్నప్పటికీ వాటిని తరలించడంలో నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని, ట్రాన్స్ఫార్మర్లు మరియు నీటి మోటార్ల నిర్వహణను సాకుగా చూపిస్తూ రైతాంగానికి సాగునీటిని మరియు తాగునీటిని అందించలేకపోతున్నారని వాటి కారణంగా మురారి చింతల, కోమనూతల, తాతి రెడ్డి పల్లె తదితర గ్రామాలలో అరటి పంటలు దెబ్బతింటున్నాయని అదేవిధంగా వేముల మండలానికి సంబంధించి కొట్టాల రాచకొండ పల్లె మరియు భూమయ్య గారి ప్రాంతాలకు కృష్ణా జలాలను తరలించడం ద్వారా ఆ ప్రాంతంలో భూగర్భ నీటి నిల్వలను పెంచే ప్రయత్నం చేశామని ఆ ప్రయత్నాలను కూడా కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఇబ్బందులు పడుతున్నామని ఏది ఏమైనప్పటికీ రానున్న వారం కాలంలో అధికారులు నీటి విషయాలకు సంబంధించి తెలియజేసిన కమిట్మెంట్ ను పూర్తిచేయాలని లేనిపక్షంలో ఆర్డీవో కార్యాలయం నందు నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లింగాల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి బాబు రెడ్డి నిత్యానంద రెడ్డి మరియు వేముల మండల నాయకులు, భయపు రెడ్డి, సాంబశివారెడ్డి ఇతర నాయకులు రైతాంగం తదితరులు పాల్గొన్నారు.

## పాలిసెట్-2026 పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి


- పులివెందుల- సింహాద్రిపురం పాలిసెట్ నిర్వహణ సమన్వయకర్త శివ శంకర్



సింహాద్రిపురం కదిలించే వార్త ఏప్రిల్ 23

పులివెందుల మరియు సింహాద్రిపురంలో 25-4-2026 న నిర్వహించే పాలిసెట్--2026 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని పులివెందుల మరియు సింహాద్రిపురం పాలిసెట్ 2026 నిర్వహణ సమన్వయకర్త ఎన్ శివశంకర్ పేర్కొన్నారు. సింహాద్రిపురం మరియు పులివెందుల పట్టణ పరిధిలో పాలిసెట్ 2026 కు సంబంధించి సుమారు 1200 మంది విద్యార్థులు హాజరుకానున్నారని పులివెందుల పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అహోబిలాపురం, ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మరియుసింహాద్రిపురం పట్టణంలో ప్రభుత్వ పాలిటెక్నిక్, నిడెల్లలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని,మొట్టమొదటిసారిగా పులివెందుల మరియు సింహాద్రిపురం ప్రాంతాల్లో10వ తరగతి విద్యార్థుల కోసం రాష్ట్రస్థాయి పోటీ పరీక్ష అయినపాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతోందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేయగలరు.పరీక్షల నిర్వహణను విజయవంతంగా చేపట్టేందుకు ఇటీవల కలెక్టరేట్లో పోలీస్, ఏపీఎస్ఆర్టీసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య, మున్సిపల్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించబడినదని, అన్ని పరీక్షా కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి.విద్యార్థులను ఉదయం 10:00 గంటల నుండి పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడతారు. పరీక్ష ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించబడుతుంది. నిర్ణీత సమయం తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడరని అధికారులు తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్తో ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షిం చేందుకు శాఖాపరమైన టౌన్ అబ్జర్వర్లు, రెవెన్యూ శాఖ ప్రత్యేక బృందాలు మరియు జిల్లా విద్యాశాఖ అధికారులను నియమించామని తెలియజేశారు.

## ప్రజా సమస్యపై తక్షణ స్పందన..
## ఇప్పట్ల ఎస్సీ కాలనీలో నీటి కష్టాలు తీర్చిన బీటెక్ రవి





లింగాల కదిలించే వార్త ఏప్రిల్ 23 లింగాల మండలం ఇప్పట్ల గ్రామం ఎస్సీ కాలనీ వాసుల తాగునీటి కష్టాలకు తక్షణ పరిష్కారం లభించింది. గత కొంతకాలంగా తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల విన్నపంపై వెంటనే స్పందించిన బీటెక్ రవి , యుద్ధ ప్రాతిపదికన అక్కడ కొత్త బోరు వేయించి నీటి సౌకర్యాన్ని కల్పించారు. తమ సమస్యను అడిగిన వెంటనే పరిష్కరించి అండగా నిలిచినందుకు ఎస్సీ కాలనీ వాసులు బీటెక్ రవి పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కాన్వకేషన్ కార్యక్రమంలో పాల్గొన్న తులసి రెడ్డి.






వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 23

వేంపల్లె నారాయణ విద్యాసంస్థలో గురువారం కాన్వకేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అన్ని సంపదలలేకల్లా విద్యా సంపద ప్రధానమైనదని,ఆ సంపదను తమ బిడ్డలకు అందించవలసిన బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందని అన్నారు.విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన,సంస్కారవంతమైన,నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని అన్నారు. మానవ జీవితంలో విద్యార్థి దశ స్వర్ణ యుగము లాంటిదని,ఈ దశను ఏ విద్యార్థి అయితే సద్వినియోగం చేసుకుంటాడో అతడు కచ్చితంగా జీవితంలో రాణిస్తాడని తులసి రెడ్డి అన్నారు. వేంపల్లి లో ఉన్న నారాయణ విద్యాసంస్థ ఆహ్లాదకరమైన వాతావరణంలో, గురుకుల విద్యా బోధన పద్ధతిలో,క్రమశిక్షణతో కూడిన, సంస్కారవంతమైన,నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడం హర్షణీయమన్నారు. శుక్రవారం నుండి 50 రోజులపాటు పాఠశాలలకు వేసవి సెలవులు ఉంటాయని,ఈ వేసవి సెలవుల్లో కూడా విద్యార్థులు ప్రకృతి నుండి విద్యను అభ్యసించాలని తులసిరెడ్డి ఉద్బోధించారు. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, ఆకాశము,భూమి, జంతువులు, పక్షులు,ఇలా ప్రకృతిలో ప్రతి ఒక్కటీ ఒక ఉపాధ్యాయుని తో సమానమని, వీటి నుండి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చునని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటరమణారెడ్డి, విద్యాసంస్థల కరెస్పాండెంట్ కొట్టె నారాయణరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి,,నామా వినయ్, విజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## శంకరమంచి వారి ఉపనయన మహోత్సవంలో పాల్గొన్న తులసి రెడ్డి.



వేంపల్లె కలిగించే వార్త ఏప్రిల్ 23

వేంపల్లె శ్రీ భవాని నీలకంఠేశ్వర ఆలయానికి చెందిన బ్రహ్మశ్రీ శంకరమంచి సాయిప్రసాద్ శర్మ, నాగలతల కుమారుడు చిరంజీవి శంకరమంచి గురు సాయి శేషాద్రి శర్మ ఉపనయన సంస్కార మహోత్సవము గండి క్షేత్రంలోని శ్రీ వాసవి నిత్యాన్నదాన సత్రం నందు శాస్త్రోక్తంగా, వైభవంగా జరిగింది.రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నామా వినయ్, విజయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వటువు శేషాద్రి శర్మను ఆశీర్వదించారు.

# ఏప్రిల్ 26 తేదీన చలో తిరుపతి గోడపత్రాలు ఆవిష్కరణ.

**- ఏఐటీయూసీ**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 23

ఏప్రిల్ 26 నుంచి 28 వరకు తిరుపతిలో జరిగే ఏఐటియుసి 18 రాష్ట్ర మహాసభలును జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేసి. బాదుల్లా భువన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బళ్లారపు రామాంజనేయులు లు విజ్ఞప్తి చేశారు.గురువారం స్థానిక వేంపల్లె యందు ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలు సంబంధించిన గోడ పత్రాలను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు నోయిడాలో కార్మికుల ఆందోళన కార్యక్రమాలు చూసైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరచి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.మహాసభలలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలుపై తీర్మానాలు చేసి చర్చిస్తామని, రాబోయే కాలంలో కార్మికవర్గ పోరాటలకు దిశానిర్దేశం చేయడానికి దోహదపడుతాయని అన్నారు. 1921 అక్టోబర్ 31న స్వాతంత్ర్య పోరాటం కార్మికులు హక్కుల నినాదంతో స్థాపించన ఏఐటియుసీ నేడు 106 సం ఉద్యమ చరిత్ర కలిగిన భారతదేశంలోని ఏకైక కేంద్ర కార్మిక సంఘంగా ఉందని అన్నారు. కార్మికుల హక్కులు, వేతనాలు, పని పరిస్థితుల మెరుగుదల, సామాజిక న్యాయం పెట్టుబడిదారీ దోపిడీకీ వ్యతిరేకంగా పోరాడుతుందని అన్నారు. కార్మిక హక్కుల రక్షణ, కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతా పథకాల కోసం మరియు ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త ఆందోళనలు, సమ్మెలు నిర్వహిస్తుందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికవర్గం అశేష త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు కాలరాస్తూ 44 కార్మిక చట్టాలు రద్దు చేసి వాటిస్థానంలో 4 లేబర్ కోడ్లుగా మార్చి వేసిందని అన్నారు. కార్మికవర్గాన్ని యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కులు యాజమాన్యాలుగానీ ప్రభుత్వాలుగానీ తమ దయాదాక్షిణ్యాలతో చేయి విదిలించిన సందర్భాలు లేవు. ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, చట్టాలు పోరాడి సాధించుకున్నవే తప్ప బుర్జువా పాలకులు ఇష్టంతో ప్రసాదించినవి కాదని అన్నారు. అసంఘటిత రంగ ఆటో హమాలీ వీది విక్రయ దారులకు సమగ్ర సంక్షేమ చట్టాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గత 15 సంవత్సరాలుగా కనీస వేతనాలు సవరించలేదని అన్నారు. వివిధ ప్రభుత్వ రంగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేలు రూపాయలుగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మల్లేశ్ బాబాపక్రుద్దీన్ వెంకటేశ్ అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు అవసరం.

**- నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టె నారాయణ రెడ్డి.**




వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 23 ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సంస్కారం ఎంతో అవసరమని నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టె నారాయణ రెడ్డి తెలిపారు. వేంపల్లి పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాల మరియు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం కాన్వకేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి వెంకట రామిరెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అన్ని సంపదలో కెల్లా విద్యా సంపద ప్రధానమైనదని,ఆ సంపదను తమ బిడ్డలకు అందించవలసిన బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందని అన్నారు.విద్యాసంస్థల యాజమాన్యాలు,ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన,సంస్కారవంతమైన ,నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని అన్నారు. మానవ జీవితంలో విద్యార్థి దశ స్వర్ణ యుగము లాంటిదని,ఈ దశను ఏ విద్యార్థి అయితే సద్వినియోగం చేసుకుంటాడో అతడు కచ్చితంగా జీవితంలో రాణిస్తాడని తులసి రెడ్డి అన్నారు. వేంపల్లి లో ఉన్న నారాయణ విద్యాసంస్థ ఆహ్లాదకరమైన వాతావరణంలో, గురుకుల విద్యా బోధన పద్ధతిలో, క్రమశిక్షణతో కూడిన, సంస్కారవంతమైన,నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడం హర్షణీయమన్నారు. నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టె నారాయణరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో విద్యాసంస్థల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సంస్కారం పెంపొందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞానం, సామాజిక బాధ్యత కూడా అలవరచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు కలిసి పనిచేసినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని చెప్పారు.నారాయణ విద్యాసంస్థలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని ఆధునిక సదుపాయాలతో పాటు విలువల ఆధారిత విద్యను అందిస్తున్నాయని, భవిష్యత్తులో మరింత మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, నారాయణ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ పుస్తక మరియు కాపీరైట్ దినోత్సవం.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 23

నేడు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పుస్తక మరియు కాపీరైట్ దినోత్సవం జరిగింది.దీనికి అధ్యక్షత వహించిన తెలుగు శాఖ అధ్యాపకురాలు డాక్టరు లక్ష్మీ నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ పుస్తకములు ప్రతి మనిషి విజ్ఞానాన్ని పెంచుకోవడం కోసం సమాజాన్ని తెలుసుకోవడం కోసం తో పాటు వ్యక్తిగతంగా మనిషి అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని అని అన్నారు. ఇది మొదటగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఏప్రిల్ 23 న,1955 వ సంవత్సరంలో ఈ ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని గుర్తించి ప్రతి సంవత్సరం అన్ని దేశాలు నిర్వహించాలని సూచించారు. ఇది వాస్తవంగా ప్రముఖ ఆంగ్ల సాహిత్య కారుడు ప్రసిద్ధి చెందిన విలియం షేక్స్పియర్ పుట్టినరోజు జరుపుకోవడం ఆనందం ఎందుకంటే విలియం షేక్స్పియర్ ప్రసిద్ధిగాంచిన రోమియో మరియు జూలియట్, మేక్బెత్ లాంటి సర్వకాలిన అంశాలను స్పృశించే నాటక రచనలతో పాటు ఆంగ్ల భాషలో నూతన పదాలను సృష్టించి ఆంగ్లభాషాభివృద్ధికి కృషి చేయడం ద్వారానే ఆయన జ్ఞాపకార్థం మనం ఈరోజు ప్రపంచ పుస్తక మరియు కాపీరైట్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని చెప్పారు.ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే.సతీష్ ముఖ్య అతిథిగా విచ్చేసి పుస్తక పఠనం అనేది ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని తద్వారా జ్ఞానం పెరగడంతో పాటు అనేక ప్రాపంచిక విషయాలను మనకు తెలుస్తాయని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథాలయ శాఖ అధిపతి డాక్టర్ పి.మాధవరావు మాట్లాడుతూ ప్రతి రోజు కొంత సమయం పుస్తక పఠనానికి కేటాయించాలి. పుస్తకం మనకు స్నేహితుడు, గురువు, మార్గదర్శిగా ఉంటాయి అన్నారు.చరిత్ర శాఖ అధ్యాపకులు డాక్టర్ బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ కాపీరైట్ అనగా ఇతరుల రచనలను అనుమతి లేకుండా కాపీ చేయకూడదనే అవగాహన కల్పించడం అన్నారు ,కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ అరవింద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మల్లేశ్వరమ్మ, కళాశాల కంప్యూటర్ శాఖాధిపతి కిరణ్మయి , ఉర్దూ అధ్యాపకులు రేష్మ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నా భర్తను చంపింది ఎవరో తేల్చండి

**- పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆస్తి డాక్యుమెంట్లను ఇవ్వాలి**

**- మృతుడు పెద్ద దస్తగిరి భార్య రమణమ్మ డిమాండ్**




కడప ఏప్రిల్ 23 కదిలించే వార్త

తన భర్త రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన పెద్ద దస్తగిరిని చంపిన వారెవరో తేల్చి వారికి కఠిన శిక్ష విధించి న్యాయం చేయాలని మృతుడు వైసీపీ నేత, రియల్ ఎస్టేట్ వ్యాపారి పెద్ద దస్తగిరి భార్య రమణమ్మ డిమాండ్ చేశారు. గురువారం వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన భర్త పెద్ద దస్తగిరి 30 సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడని, అన్ని పార్టీల నాయకులతో వ్యాపార లావాదేవీలు కలిగి ఉన్నాడని రమణమ్మ పేర్కొన్నారు. ఎవరికి హాని చేయని మనస్తత్వం.. కష్టార్జితంతోనే ఆస్తులు సంపాదించుకున్నాడని పేర్కొన్నారు. స్థలాలు కొనడం, అమ్మడం చేయడమే గాని ఎవరితోనూ ఎటువంటి గొడవలు లేవన్నారు. తన భర్తను కిరాతకంగా ఎవరు చంపారో ఎందుకు చంపారో తెలియదన్నారు. ఇంత దారుణంగా చంపిన వారెవరో తేలాలన్నారు. పోలీసులు హత్య చేసిన వారు ఎవరో తేల్చి కఠినంగా శిక్షించాలన్నారు. తన భర్త హత్య వెనుక మాజీ డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి పాత్ర ఉందో లేదో తనకు తెలియదని, హత్య వెనుక ఎవరున్నారో తేలాలన్నారు. తమ ఇంట్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆస్తి డాక్యుమెంట్లు, ఎల్ఐసి బాండ్లు, పాస్ బుక్కులు, ఇతర పేపర్లను తిరిగి ఇచ్చి నాకు నా బిడ్డలకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈరోజు ఇస్తాం.. రేపు ఇస్తాం అంటూ పోలీసులు చెబుతూ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడు పెద్ద దస్తగిరి సోదరుడు కలమల్ల చిన్న దస్తగిరి మాట్లాడుతూ తాను కూడా తన అన్నతో కొన్నిసార్లు కలిసే వ్యాపారం చేసేవాడినన్నారు. తన అన్నను దారుణాతి దారుణంగా, కిరాతకంగా 12సార్లు కత్తులతో పొడిచి ఎందుకు చంపారో అర్థం కావడం లేదన్నారు. దీనిని చూస్తుంటే తన అన్నను పెద్దవారే చంపించినట్లుగా అనుమానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం


**- వ్యాధి నిర్మూలనకు చర్యలు.**



వేంపల్లి కదిలించే వార్త ఏప్రిల్ 23

వేంపల్లి మండలంలోని తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తాళ్లపల్లిలో జడ్పీహెచ్ పాఠశాలలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా బాలబాలికలకు మలేరియా వ్యాధి వ్యాప్తి దోమల వలన వ్యాపించు వ్యాధులు వాటి నివారణ చర్యలు ప్రజల పాత్ర అనే అంశంపై మరియు దోమ జీవిత చరిత్ర దశలు గురించి చిత్రలేఖనం మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ.వీ. రవికుమార్,సామాజిక ఆరోగ్య అధికారి జి. వెంకటరత్నం, హెచ్. ఇ. టి.రెడ్డి కుమారి, టీ లక్ష్మీదేవి, ఏఎన్ఎం. కే సౌజన్య తదితర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కమల్ అమృత్ వాణి-114 శ్లోకం



ప్రేమవాక్యప్రయోగేన శత్రురపి మిత్రతాం వ్రజేత్ ।
కఠోరవచనం నిత్యం స్నేహభంగకరం భవేత్ ॥

తాత్పర్యం.ప్రేమతో మాట్లాడితే శత్రువు కూడా మిత్రుడవుతాడు.కఠిన మాటలు సంబంధాలను చెడగొడతాయి. మృదువైన మాటలు హృదయాలను గెలుస్తాయి.మాటలలో మాధుర్యం ఉండాలి .ప్రేమే బంధాలను బలపరుస్తుంది.కోపం దూరాన్ని పెంచు తుంది. సౌమ్యత జీవన సౌందర్యం.మాటలే సం బంధాలకు పునాది.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# దస్తగిరి హత్యపై జగన్ మౌనం ఎందుకు?

**- హత్యపై నిజాలు నిగ్గు తేల్చాలి**

**- నిందితులను కఠినంగా శిక్షించాలి**

**- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**



పులివెందుల రూరల్ కదిలించే వార్త ఏప్రిల్ 23:

సొంత పార్టీ కార్యకర్త పెద్ద దస్తగిరి హత్యకు గురైతే గత మూడు రోజులుగా పులివెందులలోనే ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎందుకు పరామర్శించలేదని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నిలదీశారు. ఈ హత్య వెనుక ఉన్న అసలు కారణాలను దాచిపెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ దస్తగిరి హత్యను కేవ లం గంజాయి బ్యాచ్ గొడవ గా లేదా అనుమా నాస్పద మృతి గా చిత్రీకరించి కేసును తప్పుదోవ పట్టించేందుకు కుట్ర జరుగుతోందని విమర్శిం చారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారులను (పెద్ద తలకాయలను) కాపాడేందుకే జగన్ ప్రయ త్నిసు_న్నారని ఆయన ధ్వజమెత్తారు. హత్యను గంజాయి గొడవగా మార్చేందుకు ప్రయత్నిస్తు న్నారని, హత్య వెనుక ఉన్న అసలు వ్యక్తులను బయటకు తీసుకురావాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు.

# తాగునీటి పైపులైను లీకేజీకు మరమ్మత్తులు.

**- ఇడుపులపాయ జనసేన నాయకులు పోతిరెడ్డి చలపతి.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 23

వీరన్నగట్టుపల్లి పాపాగ్ని నది నుంచి ఇడుపులపాయ గ్రామానికి వెళ్లే తాగునీటి పైపు లైను లీకేజీ కి గురయింది. దీంతో తాగునీరు వృధాగా పోతోంది. గత 5 రోజులుగా నీరు వృధాగా వెళుతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో గురువారం ఇడుపులపాయ గ్రామ ప్రజలు జనసేన నాయకులు పోతిరెడ్డి చలపతి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి తన సొంత నిధులు వెచ్చించి మరమ్మత్తులు చేయించారు. దీంతో ఇడుపులపాయ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# సాగునీటి కొరతతో రైతులు విలవిల.

**- 500 చీనీ చెట్లను జేసీబి ద్వారా తొలగించిన జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి.**



చక్రాయిపేట కదిలించే వార్త ఏప్రిల్ 23

చక్రాయపేట లో తీవ్ర సాగునీటి ఎద్దడి నెలకొందని చక్రాయపేట జడ్పిటిసి తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని పంచాయతీల లోని చెరువులు నీరు లేక ఎండిపోయాయని అన్నారు. దీంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని తెలిపారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లలో నీటి మట్టం తగ్గుముఖం పట్టిందన్నారు. దీంతో సాగునీటి సమస్య తీవ్రంగా నెలకొందని తెలిపారు. మామిడి చెట్లు, చీని చెట్లు తదితర పంటలకు సాగునీరు అందక చెట్లు ఎండిపోతున్నాయని అన్నారు. కొన్ని రోజులుగా కొందరు రైతులు వేలకు వేలు డబ్బులు వెచ్చించి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసినప్పటికి, ఆ తర్వాత ట్యాంకర్ల ద్వారా కూడా నీరు లేక చెట్లు పూర్తిగా ఎండిపోతున్నాయి. వెలిగల్లు నీళ్లు వస్తే బోర్లలో నీటి మట్టం పెరుగుతుందని ఆశాభావంతో ఉన్నప్పటికి ఆ ఆశ అడియాసకు చేరుకుంది. దీంతో సాగునీరు లేకపోవడంతో తన కున్న 5 ఎకరాల్లో వేసిన 500 చీనీ చెట్లను జేసీబి ద్వారా తొలగించినట్లు జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మండలంలో కొందరు రైతులు సాగునీరు లేక మామిడి చెట్లు, చీనీ చెట్లు, నిమ్మ చెట్లు తొలగిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల శ్రేయస్సు పై దృష్టి సారించి మండలం లోని అన్ని చెరువు లకు వెలిగల్లు నీళ్లు నింపాలని కోరారు. ఈ విషయం పై కడప జడ్పీ సమావేశంలో కలెక్టర్ దృష్టికి, అధికారుల దృష్టికి గతంలో తీసుకెళ్లి నట్లు తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి చక్రాయపేట మండలంలో సాగునీటి సమస్యలను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని జడ్పిటిసి తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి కోరారు.

# కదిరి ఎమ్మెల్యేను కలిసిన కొట్టె నారాయణ రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 23 కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ను వేంపల్లె నారాయణ ఒలంపియాడ్ విద్యాసంస్థల అధినేత కొట్టె నారాయణ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం తలుపుల మండలంలో నారాయణ ఓలంపియాడ్ క్యాంపస్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం కడపకు వెళుతుండగా మార్గమధ్యం లోని వేంపల్లె లోని పాత గండి రోడ్డు నందు గల నారాయణ జూనియర్ కళాశాల మరియు ఇంగ్లీష్ మీడియం పాఠశాల ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ ను నారాయణ సిబ్బంది శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా నారాయణ విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయని కొనియాడారు. నాణ్యమైన విద్యతో పాటు పోటీ పరీక్షల్లో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దడం అభినందనీయమని తెలిపారు. అలాగే, గ్రామీణ ప్రాంతాల్లో కూడా మెరుగైన విద్య అందించడం ద్వారా సమాజ అభివృద్ధికి వేంపల్లె నారాయణ విద్యాసంస్థలు విశేషంగా దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.

# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా నేడు వేంపల్లె లో గ్రామసభ.

**- పంచాయతీ కార్యదర్శి ఏమిరెడ్డి నాగభూషణం రెడ్డి.**



వేంపల్లె కదిలించే వార్త ఏప్రిల్ 23

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు 24వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు వేంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించ నున్నట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి ఏమిరెడ్డి నాగభూషణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామసభకు వేంపల్లి గ్రామానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు హాజరై, గ్రామ అబి వృద్ధికి సంబంధించిన అంశాలపై తమ సూచనలు, సలహాలు ఇవ్వాలని, అవసరమైన తీర్మానాలను ఆమోదించాలని ఆయన కోరారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, అందరూ ఈ గ్రామసభలో పాల్గొని గ్రామ ప్రగతికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ బడులను బలోపేతంచేద్దాం

**- ఎంఈఓ రామకృష్ణయ్య**





లింగాల కదిలించే వార్త ఏప్రిల్ 23:-కడప జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గురువారం ఉదయం రాంగోపాల్ రెడ్డి ప్రత్యేక దూతగా పులివెందుల మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కి,వై ఎస్ అవినాష్ రెడ్డి ఎంపీ కి మరియు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కి వారి వారి నివాసంలో / ఆఫీసులో కలిసి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సందేశం తో కూడిన లెటర్ ను అందజేయడం జరిగింది. ఇందులో ప్రధానంగా ప్రభుత్వ బడుల బలోపేతానికి స్థానిక ప్రజాప్రతినిధులు సహకారం అందించాలని రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో నమోదు శాతం పెంచడానికి మనమందరం కలిసి కృషి చేయాలని కోరుతూ ప్రత్యేకంగా విజ్ఞాపన పత్రాన్ని పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఈవో తో పాటు, మాజీ డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ రెహమాన్ పులివెందుల మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర రావు లింగాల మండలం విద్యాశాఖ అధికారులు విశ్వనాథరెడ్డి, రామకృష్ణయ్య మరియు అహోబిలాపురం ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి పాల్గొనడం జరిగింది

# నీరు కలుషితం కాకుండా పాడైన బోర్లు తొలగించండి.

**- ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.**



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 23 ఏప్రిల్

తిరుపతిలో అంబేద్కర్ కాలనీలోమరమ్మత్తులకు గురైన బోర్లలోని కలుషిత నీరు తాగడం వలన రోగాలు వచ్చే ప్రమాదం ఉందని, వాటిని తొలగించాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని 39, 41 వార్డులు చెన్నారెడ్డి కాలనీ, అంబేద్కర్ కాలనీ లో ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలసి ఇంచార్జి కమిషనర్ పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మురుగునీటి కాలువలు, రోడ్డు సరిగా లేవని, త్రాగునీరు సరిగా రావడం లేదని, పాడైపోయిన బోర్లను తీసివేయాలని కోరారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ పాడైన బోర్లను మరమ్మతులు చేసినా నీటి కలుషితం వలన రోగాలు వస్తాయని, వాటిని తొలగించాలని అధికారులకు సూచించారు. త్రాగునీరు ప్రజలకు సరిపడేన్ని, ఒక నిర్థిష్ట సమయంలో సరఫరా చేయాలని తెలిపారు. కాలువలు, రోడ్లు పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. ఇంచార్జి కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ వెంకట ప్రసాద్, ఏసిపి మూర్తి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి, ఆర్.ఐ.నరేష్ తదితరులు ఉన్నారు.

# తిరుచానూరు శ్రీ పద్మావతీ ఆలయం వద్ద ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు టిటిడి



తిరుపతి రూరల్ కదిలించే వార్త 23 ఏప్రిల్

తిరుపతి రూరల్ లోతిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ప్రథమ చికిత్స కేంద్రాన్ని గురువారం ప్రత్యేక పూజలతో టిటిడి ప్రారంభించింది.ఆలయానికి రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, ఆలయ సమీపంలోనే ప్రాథమిక వైద్య సేవలు అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ ప్రథమ చికిత్స కేంద్రం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు వైద్య సేవలు అందిస్తారు. ఈ కేంద్రం ద్వారా భక్తులకు మరియు తిరుచానూరులో పనిచేసే సిబ్బందికి తక్షణ వైద్య సేవలు, ఫస్ట్ ఎయిడ్, సాధారణ చికిత్సలు అందిస్తారు. చిన్నపాటి అనారోగ్యాలు, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించి, అవసరమైతే ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించే ముందు రోగులను స్థిరపరిచే సేవలు అందించనుంది.ఈ కార్యక్రమంలో సీఎంవో డా.బి. కుసుమకుమారి, వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అడ్మిషన్స్ చేయడం అన్యాయం..

**- అడ్మిషన్స్ అన్ని బయటి రాష్ట్రల వారికి అమ్ములోంటున్న వారిపైన చర్యలు తీసుకోవాలి...**

**- వైవియు వైస్ ఛాన్సెలర్ బెల్లంకొండ రాజశేఖర్ ని కలిసి వినతిపత్రం ఇచ్చిన**

**- ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రమావత్ జగన్ నాయక్**



కడప ఏప్రిల్ 23 కదిలించే వార్త ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అడ్మిషన్ చేయడం అన్యాయం, కడప జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా క్రమంగా చేస్తున్న బి. ఏడ్ అడ్మిషన్స్ ఆపాలని వైవియు లోని పరిపాలన భవనం లో వైస్ ఛాన్సెలర్ బెల్లంకొండ రాజశేఖర్ కి ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రమావత్ జగన్ నాయక్ వినతిపత్రం ఇచ్చారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని బి. ఎడ్ కళాశాలల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిబంధనలు ఏ ఒక్కటి పాటించడం లేదు. వైవియు పరిధిలోని బి.ఎడ్ కళాశాలలో ఒక్క చోట కూడా అధ్యాపకులు లేరు, తరగతి గదులు వుండవు, లైబ్రరీ గాని ఏమి లేకుండా ఆఖరికి కళాశాల పేరు గల బోర్డు కూడా ఉండదు. బిల్డింగ్ లు కూడా లేకుండానే అడ్మిషన్స్ నిర్వహించుకొంటున్నారు.అడ్మిషన్ కు 70 వేల రూపాయలు అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం గా బయటి రాష్ట్రాలకు అమ్ముకొంటున్నారు. వైవియు అధికారుల తీరు సరైంది కాదు. తక్షణమే ఆయా కళాశాల పై చర్యలు తీసుకోవాలని, 2026-27 విద్యాసంవత్సరంనకు బి. ఎడ్ అడ్మిషన్స్ అనుమతించకుండా ఆపి, పాఠశాల విద్యను కాపాడాలని కడప జిల్లా వ్యాప్తంగా వున్నా బి.ఎడ్ కళాశాలల అక్రమాలపై చర్యలు తీసుకోవాలని వైవియు లోని సిడిసి అధికారులు లాలూచి పడి తరగతులు నిర్వహించకుండా అక్రమాలకు పాల్పడుతున్న బి. ఎడ్, కళాశాలపై చర్యలు తీసుకుని వైవియు సిడిసి లో బిఎడ్ కళాశాలల్లో జరుగుతున్న అవినీతి పై విచారణ చేయాలని లోకల్ అభ్యర్థులకు బిఎడ్ సీట్లు కేటాయించాలి.జిల్లా విద్యార్థులకు బి.ఎడ్ సీట్లు కేటాయించకుండా ఒడిస్సా వారికి సీట్లు ఇవ్వడం అన్యాయం వీటి పైన చర్యలు తీసుకోవాలని అడ్మిషన్స్ ప్రక్రియలో ముందస్తుగా చేయడంలో వున్నా లోపాయికారి ఒప్పందం ఏంటని ప్రశ్నించారు.. కళాశాలల్లో క్లాసులు, అధ్యాపకులు, కనీసం కళాశాల బోర్డు లేకుండా ఉండడం అన్యాయం అని ప్రశ్నించాచ్చారు. దీని పై పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, శశాంత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# వడమాలపేట మండలం లో సెన్సెక్స్ -2027 పేజ్ -1 పై ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్ లకు శిక్షణా తరగతులు

**- జిల్లా కలెక్టర్ తో కలసి పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు స్టేట్ నోడల్ ఆఫీసర్ ఫర్ సెన్సెస్-2027**

**- మే 1 నుండి మే 21 వరకు సెన్సెక్స్ -- 2027 నిర్వహణ ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**- సెన్సెక్స్ -2027 లో వచ్చే ఫలితాల ప్రకారం రాష్టానికి నిధులు, సంక్షేమ పథకాలు అందుతాయి**

**- రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు స్టేట్ నోడల్ ఆఫీసర్ ఫర్ సెన్సెస్-2027 ఎస్ ఎస్ రావత్**

**- సెన్సెక్స్ -2027 పై ఎన్యూమరేటర్ లు, సూపర్వైసర్ లు పూర్తి అవగాహన కలిగి ఉండాలి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతి రూరల్ కదిలించే వార్త 23 ఏప్రిల్నగిరి నియోజకవర్గంలోవడమాలపేట, మండలం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న సెన్సెక్స్ -2027 ఫేజ్ -1 లో భాగంగా ఎన్యూమరేటర్ లు, సూపర్వైజర్ ల కు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను పరిశీలించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు స్టేట్ నోడల్ ఆఫీసర్ ఫర్ సెన్సెస్-2027 ఎస్ ఎస్ రావత్ పేర్కొన్నారు. గురువారం వడమాలపేట మండల తహాశీల్దార్ కార్యాలయంలో సెన్సెక్స్ -2027 ఫేజ్ -1 లో భాగంగా ఎన్యూమరేటర్ లు, సూపర్వైజర్ ల కు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్, సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ నివాస్ లతో కలసి రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు స్టేట్ నోడల్ ఆఫీసర్ ఫర్ సెన్సెస్-2027 పరిశీలించారు. ఈ సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో సెన్సెక్స్ కార్యక్రమాన్ని పరిశీలించడానికి రావడం జరిగిందని, ఇందులో భాగంగా వడమాలపేట మండలంలో ఎన్యూమరేటర్స్, సూపర్వైజర్స్ ట్రైనింగ్ ను పరిశీలించడ మరింత వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెన్సెక్స్ -2027 ఫేజ్ -1 పై ఎన్యూమరేటర్ లు, సూపర్వైసర్ లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణ లో భాగంగా అందిస్తున్న మెటీరీయల్ ను పూర్తి గా చదువుకోవాలన్నారు. సందేహాలు ఉంటే పై స్థాయి అధికారులను సంప్రదించాలన్నారు. సెన్సెక్స్ లో భాగంగా ఇంటింటికి వెళ్ళినపుడు ప్రజలు అడిగే ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్యూమరేటర్లు, సూపర్వైసర్ల ను కలెక్టర్ కోరారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ నరసింహులు, ఆర్డిఓ రామ్మోహన్, ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో సమాజ మార్పుకు శ్రీకారం చుట్టిన రామానుజాచార్యులు

**- శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి**

**- శ్రీ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు ఘనంగా ప్రారంభం**



తిరుపతి కదిలించే వార్త 23 ఏప్రిల్తిరుపతిలో అన్నమాచార్య ప్రాజెక్టుభగవంతుడు అందరివాడని, సమాజంలో ప్రతి ఒక్కరూ సమానత్వ భావనతో జీవించాలనే సందేశాన్ని శ్రీ రామానుజాచార్యులు ఇచ్చారని తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి తెలిపారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో సోమవారం సాయంత్రం శ్రీ రామానుజాచార్యుల అవతార మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు ఏప్రిల్ 22 వరకు మూడు రోజుల పాటు జరుగనున్నాయి.ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ చిన్నజీయర్ స్వామి మాట్లాడుతూ, ఆదిశేషుని అవతారమైన రామానుజాచార్యులు శరణాగతి భక్తిని విస్తృతంగా ప్రచారం చేశారని చెప్పారు. శరణాగతి భావంతో భగవంతుని సేవించడం ద్వారా జీవితం సార్థకమవుతుందని వివరించారు.అలాగే, ఆయన ప్రచారం చేసిన విశిష్టాద్వైత తత్వం భక్తి, జ్ఞానం, సేవ మార్గాలను కలిపి సమాజానికి దిశానిర్దేశం చేసిందన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమానత్వాన్ని ప్రోత్సహించిన ఆచార్యుడిగా ఆయన నిలిచారని వివరించారు.తదుపరి తిరుపతికి చెందిన శ్రీ సరస్వతి ప్రసాద్ బృందం ఆలపించిన సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ శ్రీ పురుషోత్తం మరియు భక్తులు పాల్గొన్నారు.

# జన గణన ప్రాముఖ్యతను గుర్తెరిగి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలి

**- రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు స్టేట్ నోడల్ ఆఫీసర్ ఫర్ సెన్సెస్-2027 ఎస్ ఎస్ రావత్**

**- జన గణన పై ప్రజల్లో అవగాహన కలిగించే వీడియో లను ఆవిష్కరించిన రాష్ట్ర సెన్సెస్ నోడల్ అధికారి**



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 23 ఏప్రిల్

తిరుపతిలో జన గణన ప్రాముఖ్యతను గుర్తెరిగి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు సెన్సెస్-2027 స్టేట్ నోడల్ అధికారి ఎస్.ఎస్.రావత్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సెన్సెస్ 2027 ఫేజ్ -1 ఇళ్ల గణన కార్యక్రమం పై సమీక్షా సమావేశంలో రాష్ట్ర సెన్సెస్ ఆపరేషన్ మరియు సిటిజన్ రిజిస్ట్రేషన్ డైరెక్టర్ జె.నివాస్, జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ లతో కలసి సెన్సెస్-2027 స్టేట్ నోడల్ అధికారి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనలో భాగంగా 2027 జనగణన సమర్థవంతంగా చేపట్టాలన్నారు. భారతదేశ జనాభా సుమారు 150 కోట్లు కాగా, ఆంధ్రప్రదేశ్ జనాభా సుమారు 5.5 కోట్లుగా ఉందన్నారు. మన రాష్ట్ర జనాభా యూరప్‌లోని అనేక దేశాల కంటే ఎక్కువగా ఉండటం గమనార్హమన్నారు. ఈసారి జనాభా గణనను పాత పద్ధతిలో కాకుండా పూర్తిగా మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఇంటిని లాటిట్యూడ్ (ాఘఙబంవ) మరియు లాంగిట్యూడ్ (ాశీఅస్త్రఙబంవ) ఆధారంగా జియో-ట్యాగింగ్ చేయడం ద్వారా ఖచ్చితత్వాన్ని నిర్ధారించగలమన్నారు. రాష్ట్రంలో మే 1 నుండి మే 30 వరకు గృహాల జాబితాను (హౌస్ లిస్టింగ్) సేకరించడం జరుగుతుందన్నారు. తిరుపతి జిల్లాలోని గ్రామ మరియు వార్డు సచివాలయాల నెట్‌వర్క్‌ను ఈ ప్రక్రియలో సమర్థవంతంగా వాడుకోవాలన్నారు. మెప్మా, నరేగా, సెర్ప్ సిబ్బందిని వినియోగించడం ద్వారా ఇళ్ల గణనను వంద శాతం చేపట్టేందుకు వీలుందన్నారు. వీటి పై ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తే ఈ కార్యక్రమం మరింత విజయవంతం అవుతుందన్నారు. ఇళ్ల గణన ద్వారా సమాచారం అందించినంత మాత్రాన ప్రభుత్వ పథకాల లబ్ధిలో ఎటువంటి ఆటంకాలు ఉండవని, యధాతథంగా కొనసాగుతాయనే అంశాన్ని ఎన్యూమరేటర్లు ప్రజలకు స్పష్టంగా తెలియజెప్పాలన్నారు. స్వీయ గణన ద్వారా ప్రజలు అందించిన ఇండ్ల స్థితి, వసతులు మొదలైన వివరాలను గోప్యంగా, సురక్షితంగా ఉంచడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ గణన ప్రక్రియలో పాల్గొని, ఎన్యూమరేటర్లకు సరైన సమాచారం అందించి జిల్లా అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సెన్సెస్ ఆపరేషన్ మరియు సిటిజన్ రిజిస్ట్రేషన్ డైరెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ 15 సంవత్సరాల తరువాత 30 రోజుల పాటు సెన్సెక్స్ కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాయన్నారు. సెన్సెస్ పై అధికారులందరూ ప్రత్యేక దృష్టి సారించి వివరాలను సేకరించాలన్నారు. తహశీల్దార్లు, ఎంపిడిఓ లు తమ మండల పరిధిలోని ఇళ్ల గణన శాస్త్రీయంగా చేపట్టాలన్నారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా గ్రామ సరిహద్దులు మార్పులు జరిగి ఉంటే వాటికి అనుగుణంగా సెన్సెస్ కార్యక్రమం చేపట్టాలన్నారు. నోడల్ అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్ళినప్పుడు ఇళ్ల గణనలో ఎన్యూమరేటర్ లకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న సెల్ఫ్ ఎన్యూమరేషన్ మరియు ఇళ్ల గణన పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర నోడల్ అధికారికి వివరించారు. జిల్లాలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ 16.04.2026 నుండి 30.04.2026 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ స్థాయి వరకు గల వారి సిబ్బందిని సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకునే విధంగా ఆదేశాలిచ్చామన్నారు. ఈ సందర్భంగా జన గణన పై ప్రజల్లో అవగాహన కలిగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన లఘు చిత్రాన్ని, ప్రముఖ సినీ నటుడు మరియు ఎం ఎల్ ఏ నందమూరి బాలకృష్ణ, ప్రముఖ క్రీడాకారిణి పి వి సింధు లచే రూపొందించిన ప్రత్యేక సందేశాత్మక వీడియో లను రాష్ట్ర సెన్సెస్ నోడల్ అధికారి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు సెన్సెస్-2027 స్టేట్ నోడల్ అధికారి, రాష్ట్ర సెన్సెస్ ఆపరేషన్ మరియు సిటిజన్ రిజిస్ట్రేషన్ డైరెక్టర్ లకు శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిమలను అందించి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ నరసింహులు, డిఎఫ్ఓ సాయిబాబా, జిల్లా లోని ఆర్ డి ఓ లు, సెన్సెస్ మరియు అసిస్టెంట్ సెన్సెస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు చొరవతోనే విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలు



రూఫ్ టాప్ సోలార్ కు ప్రోత్సాహం

**- కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 500 మందికి పైగా నియామకాలు**

**- సీఎం సూచనల మేరకు విద్యుత్ కొనుగోళ్లు గణనీయంగా తగ్గించాం**

**- విద్యుత్ కొనుగోళ్లు పై మాట్లాడే హక్కు వైసీపీకి లేదు**

**- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

తిరుపతి రూరల్ కదిలించే వార్త 23 ఏప్రిల్

తిరుపతి విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాల ప్రక్రియ కొనసాగుతోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 18 మంది లబ్దిదారులకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఇప్పటివరకు రాష్ట్ర విద్యుత్ శాఖలో 500కు పైగా కారుణ్య నియామకాలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చొరవతోనే ఈ నియామకాలు వేగవంతంగా జరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. కుటుంబాలను ఆదుకోవడం లక్ష్యంగా ఈ కారుణ్య నియామకాలు అమలు చేస్తున్నామని, అర్హులైన వారికి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... తాను విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఎక్కువ మంది కారుణ్య నియామకాల కోసం తన వద్దకు వచ్చే వారని గుర్తు చేశారు. కొందరికి వయో పరిమితిలో బేధాలు ఉండటంతో ఈ విషయాన్ని వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. సీఎం కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. కారుణ్య నియామకాల విషయంలో వయస్సు, ఎక్కువ అయినా తక్కువ అయినా., వయో పరిమితికి సడలింపు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 500పైనే కారుణ్య నియామకాలు చేపట్టగా, అందులో సుమారు 30 మందికి ప్రత్యేక అనుమతులు ఇచ్చామన్నారు. అదే విధంగా ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్ పనులు మరింత వేగవంతం కావడానికి అవసరమైన ఉద్యోగుల నియామకం విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లామని మంత్రి తెలిపారు. త్వరలోనే ఏఈ స్థాయిలో శాఖాపరమైన నియామకాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

### సీఎం చంద్రబాబు ప్రత్యేక అభిమానంతో.

పగలూ, రాత్రీ తేడా లేకుండా విధి నిర్వహణలో పాల్గొనే విద్యుత్ శాఖ ఉద్యోగులన్నా, ఆ శాఖన్నా.., సీఎం చంద్రబాబుకు ప్రత్యేక అభిమానమని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అందుకే కారుణ్య నియామకాల విషయంలో ప్రత్యేక అనుమతులు ఇచ్చారని తెలిపారు. విద్యుత్ ప్రమాద బాధితుల విషయంలోనూ తప్పొప్పులను బేరీజు వేసుకోకుండా ఎంతో సానుకూల దృక్పథంతో పరిహారం అందిస్తున్నట్లు చెప్పారు. తుఫానుల సమయంలో ఎస్పీడీసీఎల్ నుంచి వచ్చిన 1500 మంది సిబ్బంది గోదావరి, విశాఖ జిల్లాల్లో ప్రాణాలకు తెగించి విశేష సేవలందించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. విపత్కర పరిస్థితుల్లో 12,000 కొత్త విద్యుత్ స్తంభాలు మార్చి.. 24 గంటల్లోనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం ఎంతో గొప్ప విషయమన్నారు. సీఎం చంద్రబాబు పాలన అనుభవంతో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయన్నారు. పెట్టుబడులు, పరిశ్రమల రాకతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ కూడా గణనీయంగా పెరిగిందన్నారు. డిమాండ్ కు తగినట్టుగా విద్యుత్ శాఖ కూడా రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి నమోదు చేస్తోందని వివరించారు. ముఖ్యమంత్రి సూచనలతోనే విద్యుత్ కొనుగోళ్లను కూడా తగ్గించామన్నారు. ప్రజల్లో 94 శాతం సంతృప్త స్థాయి ఉండేలా విద్యుత్ శాఖ పనితీరు ఉండాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమని స్పష్టం చేశారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచిన వైసీపీ ప్రభుత్వం ఆ ఛార్జీలను ప్రజలతో కట్టించారని మంత్రి విమర్శించారు. లాభాల్లో ఉన్న విద్యుత్ శాఖను విధ్వంసం చేసిన వైసీపీకి విద్యుత్ శాఖ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని తేల్చి చెప్పారు.

### పూతలపట్టు నియోజకవర్గంలో ఉచిత సోలార్ రూఫ్ టాప్ యూనిట్ల ప్రారంభం.

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలోని ఆకనంబట్టు ఎబౌ ప్రాంతంలో ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత సోలార్ రూఫ్ టాప్ యూనిట్లను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే ఎస్సీ, ఎస్టీ వినియోగదారులందరికీ సుమారు రూ.1.25 లక్షల విలువైన 2 కేవీ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ యూనిట్లను ఉచితంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలోనే 4,200 ఇళ్లకు ఉచిత సోలార్ బిగిస్తున్నామని దీనికి సుమారు రూ.52 కోట్లకుపైగా ఖర్చు అవుతుందన్నారు. పూతలపట్టులోనే రూ.175 కోట్ల ఆర్డీఎస్ఎస్ పనులు జరుగుతున్నాయన్నారు. సుమారు రూ.77 కోట్ల పనులు ఇప్పటికే పూర్తయని చెప్పారు. విద్యుత్ శాఖ మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించి జరుగుతున్న ఆర్డీఎస్ఎస్ పనులతో ప్రజలకు, ప్రభుత్వానికి కూడా లాభమేనన్నారు. రాబోయే మూడు, నాలుగు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో 6 లక్షల ఉచిత సోలార్ కనెక్షన్లు ఇస్తామని తెలిపారు. పీఎం కుసుమ్ ద్వారా రైతులకు కూడా 9 గంటల సోలార్ విద్యుత్ అందిస్తామని మంత్రి చెప్పారు. వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి పెండింగ్ లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పూర్తి చేస్తామని వెల్లడించారు. లోడ్ తగ్గించేందుకు, లో ఓల్టేజ్ లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఎస్పీడీసీఎల్ పరిధిలో 65 సబ్ స్టేషన్ల నిర్మాణానికి ఈఆర్సీ అనుమతులు తీసుకున్నామన్నారు.

### దేశం మొత్తం ట్రూ అప్... ఏపీలోనే ట్రూ డౌన్..

దేశం మొత్తం ట్రూ అప్ ఛార్జీలను వసూలు చేస్తున్నా., ఏపీలో ట్రూ డౌన్ చేసి ప్రజలపై భారం లేకుండా చేశామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీలు ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచ వద్దని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారన్నారు. అవకాశాన్ని బట్టి ఛార్జీలను తగ్గించాలని చెప్పారన్నారు. ఖర్చు తగ్గించుకుంటే ప్రజలపై భారాలు తగ్గుతాయన్న ముఖ్యమంత్రి సూచనలతో ముందుకు వెళ్తున్నామన్నారు. లోడ్ ఉన్న ప్రాంతాల్లో లో ఓల్టేజ్ లేని., నాణ్యమైన విద్యుత్ అందించడానికి రూ.6 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా సబ్ స్టేషన్లు నిర్మిస్తుండటంతో పాటు కొత్త లైన్లు వేస్తున్నామన్నారు. ఆర్థికపరమైన అడ్డంకులు ఉన్నా ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేర్చామన్నారు. రూ.34,000 కోట్లు సంక్షేమ పెన్షన్ల కోసమే ఖర్చు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే కొత్త పెన్షన్లు కూడా అందిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. అదే విధంగా విద్యార్థులకు ఒకే రోజు రూ.10,000 కోట్లకుపైగా తల్లికి వందనం ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. శ్రీసిటీతో పాటు శ్రీకాళహస్తిలోనూ సబ్ స్టేషన్లు ప్రారంభించామన్నారు. అదే విధంగా పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారుపాళెంలో 132 కేవీ సబ్ స్టేషన్ కు 5 ఎకరాల భూమి కావాలని, భూమి అందుబాటులోకి వచ్చిన వెంటనే సబ్ స్టేషన్ నిర్మిస్తామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

### రూఫ్ టాప్ సోలార్ కు ప్రోత్సాహం

విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని ఏపీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ ఛ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గంలోని ఆకనంబట్టు గ్రామంలో రాష్ట్ర ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను ప్రారంభించిన కార్యక్రమంలో సీఎండి మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసమే 'డయల్ యువర్ సిఎండి', 'కరెంటోళ్ళ జనబాట' 'పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక' లాంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. వినియోగదారులు తమ ప్రాంతాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు, కంచెలేని ట్రాన్స్ఫార్మర్లు తదితర సమస్యలను తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. వినియోగ దారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు వీలుగా అవసరమైన ప్రాంతాల్లో ఆర్డిఎస్ఎస్ పథకం కింద అభివృద్ధి పనులను చేపడుతున్నామని వివరించారు. ఫీడర్ సోలరైజేషన్ ద్వారా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి, రైతులకు మరింత మెరుగ్గా పగటిపూట 9 గంటల విద్యుత్తును సరఫరా చేస్తామని తెలిపారు. ఉద్యోగులు మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్తూ సంస్థను మరింత అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు కే. గురవయ్య, పి. అయూబ్ ఖాన్, కె. రామ మోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె రమణాదేవి, ఎన్. శోభా వాలెంటీనా, కె. ఆదిశేషయ్య, ఎస్. రమణ, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కే. జనార్ధన్ నాయుడు, జాయింట్ సెక్రటరీ ఎం. గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ తో పాటు అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

---

## వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆహ్వానించిన ఎంపీపీ నారాయణరెడ్డి



కూడేరు ,కదిలించే వార్త/ ఏప్రిల్ 23: ఎంపీపీ నారాయణరెడ్డి- లీలావతి దంపతులు, కుమారుడు యశ్వంత్ గురువారం పులివెందులలోని క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ సిపి అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మే 3న అనంతపురంలోని ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ లో తమ కుమారుడు యశ్వంత్ వివాహం కీర్తనతో జరగనుంది. ఈ వివాహ కార్యక్రమానికి రావాలని ఎంపీపీ దంపతులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆహ్వానించారు

## నాదెండ్ల భాస్కరరావు కి నివాళులర్పించిన అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 23 :అనారోగ్యంతో హైదరాబాద్ లో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన మాజీ ముఖ్యమంత్రి, ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తండ్రి గారైన నాదెండ్ల భాస్కరరావు కి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావులు నివాళులు అర్పించారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని నాదెండ్ల నివాసంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భాస్కరరావు పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం నాదెండ్ల మనోహర్ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### మాజీ సీఎం జగన్ ని కలిసిన జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్



**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 23 :వైస్సార్సీపీ అధ్యక్షులు IYS జగన్మోహన్ రెడ్డి ని బెంగళూరు హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలసిన వైస్సా ర్సీపీ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్**

---

## రాష్ట్ర భవిష్యత్ కోసం సీఎం చంద్రబాబు భగీరథునిలా పని చేస్తున్నారు

**- భగీరథ జయంతి సందర్భంగా అర్బన్ టీడీపీ నాయకులు**

**- అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా భగీరథుని జయంతి వేడుకలు**



అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 23 :

రాష్ట్ర భవిష్యత్ కోసం, ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు భగీరథునిలా పని చేస్తున్నారని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో భగీరథుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భగీరథుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్ లు మాట్లాడుతూ భగీరథుడు కఠోర తపస్సుతో గంగానదిని భువికి తీసుకువచ్చిన మహానుభావుడని కొనియాడారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన భగీరథుని పట్టుదల, త్యాగం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. భగీరథుని మహత్తును ప్రజలకు తెలియజేయాలన్న లక్ష్యంతో ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు నీరందించాలని భగీరథుని స్ఫూర్తితో పని చేస్తున్నారన్నారు. వైసీపీ సృష్టించే అడ్డంకులను అధగమిస్తూ ఆయన చేస్తున్న కృషి అనిర్వచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బోయపాటి బాలప్ప, టిడిపి బిసి సెల్ నాయకులు జోగి రాజేంద్ర, టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ లు కాయగూరల శ్రీధర్, వన్నూరప్ప, పొట్లూరి కేశవ నాయుడు, చేపల హరి, ఐ టిడిపి నగర అధ్యక్షుడు మధు కుమార్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, ఈడిగ నాగభూషణం, రామలింగం, కదిరప్ప, దాడి రమేష్, నాని, నరసింహులు, తిమ్మరాజు, వడ్డే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఉమ్మడి అనంతపురం జిల్లాలలోని జ్యుడిషియరీ, పోలీసు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా జడ్జి శ్రీ ఇ.భీమారావు నేతృత్వంలో ఆయన ఛేంబర్లో సమన్వయ సమావేశం





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 23 :

జిల్లా జడ్జి తో పాటు ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్రీమతి సత్యవాణి, ఉమ్మడి జిల్లాల ఎస్పీలు శ్రీ పి.జగదీష్ ఐపిఎస్, శ్రీ సతీష్ కుమార్ ఐపిఎస్, ఇతర అధికారులు పాల్గొన్నారు. మే నెల 9 వ తేదీన జరిగే లోక్ అదాలత్ నేపథ్యంలో అందరూ సమన్వయంతో పని చేయాలని, బాధితులకు న్యాయం... నిందితులకు శిక్షలు పడేలా సమిష్టిగా కృషి చేద్దామని సంయుక్తంగా పిలుపునిచ్చారు. అంతేకాకుండా... పోలీసులు, న్యాయశాఖ, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు సుహృద్భావ వాతావరణంలో పని చేయడానికి అవసరమైన సమస్యలుపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రాజశేఖర్ , ప్రిన్సిపల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ బాలకోటేశ్వరరావు, ఎక్సైజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

## ఇంద్రియ ప్రియదర్శిని హోటల్ తనిఖీ చేపడుతున్న అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ ఆఫీసర్ కె దేవరాజ్..





అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 23 :

కదిలించే వార్త, ఏప్రిల్ 23 : అనంతపురం, స్థానిక నగరంలో నడిబొడ్డున ఉన్న ఇంద్రియ ప్రియదర్శిని హోటల్ తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ ఆఫీసర్ కే దేవరాజ్ మాట్లాడుతూ ఎక్స్పైర్ అయిపోయిండేటివి. వాడకూడదు, దోశ పిండి, ఆయిల్స్, పాలు, ఉప్మా రవ్వ, బియ్యము, కంది బెల్లు, గోపి రైస్ పొడి శాంపుల్ తీసుకోవడం జరిగి నది. రెస్టారెంట్, హోటల్స్, ఫుడ్ లైసెన్స్ లేకపోతే తప్పనిసరిగా ఫుడ్ ఆఫీసుకు వచ్చి అప్లై చేసుకోవాలి, ఎవరైనా కల్తీ ఆహారం, కల్తీ పాలు, చేయాలని చూస్తే కఠినమైన చర్యలు తీసుకుంటాము అన్నారు. ప్రజలు ఎక్స్పైర్ డేట్ ఉండేటివే వాడండి.. ఇందిరా ప్రియదర్శిని హోటల్స్ లో కొన్ని పదార్థాలు శాంపుల్ తీసుకోవడం జరిగినది. హోటల్ ఎటువంటి కల్తీ జరిగిన అనేది తెలిసిందో చట్టపరమైన చరలు ఇంద్రియ ప్రియదర్శిని హోటల మీద తీసుకుంటాం .. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఎస్పీ ఆదేశాలతో గ్రామసభలు... మహిళల భద్రతపై అవగాహనలు

- గంజాయి కట్టడి, సైబర్ నేరాల నియంత్రణ, తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన తెస్తున్న పోలీసులు





**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 23** :అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఖ్రూూ ఆదేశాల మేరకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించారు. మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన చేశారు. ముఖ్యంగా స్త్రీరక్ష పోర్టల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంట్లో నుంచే నేరుగా జిల్లా ఎస్పీ దృష్టికి తీసికెళ్లి పరిష్కరించుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. శక్తి యాప్, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన చేశారు. ఆపదలో ఉన్న మహిళల భద్రత/ రక్షణ కోసం ప్రభుత్వం ఈ యాప్ ను రూపొందించిందని, మహిళలు తమ సెల్ ఫోన్లలో యాప్ డౌన్లోడ్ చేసుకుని ఎలా రక్షణ పొందవచ్చో తెలియజేశారు. అంతేకాకుండా... నేరాల జోలికెళ్లరాదని... అక్రమ మద్యం, మట్కా, పేకాట, గుట్కా, తదితర చట్టవ్యతిరేక కార్యపాల జోలికెళ్లొద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, సైబర్ నేరాలు, గంజాయి – అనర్థాలపై చైతన్యం చేశారు.

# అనంతపురం జిల్లా...కళ్యాణదుర్గం నియోజకవర్గం :

- మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ఎలాంటి ఉపేక్షలు ఉండవు
- మహిళల సమస్యల పరిష్కారమే ప్రాధాన్యతగా తీసుకున్నాం
-- జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఖ్రూూ
- కళ్యాణదుర్గం పట్టణంలో మహిళలు, చిన్నారుల భద్రతపై విస్తృత అవగాహన సదస్సు... భారీగా బైకు ర్యాలీ ... పాల్గొన్న జిల్లా ఎస్పీ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే





**కళ్యాణదుర్గం, క్రైమ్, కదిలించే వార్త, ఏప్రిల్ 23 :**



కళ్యాణదుర్గం పట్టణంలోని గోవిందరాజులు కళ్యాణ మండపంలో ఈరోజు మహిళలు మరియు చిన్నారుల భద్రతపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఖ్రూూ మరియు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే శ్రీ అమిలినేని సురేంద్రబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... సమాజంలో పెరుగుతున్న వివిధ నేరాల నేపథ్యంలో మహిళలు, పిల్లలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. మహిళల భద్రతకు సంబంధించి ప్రభుత్వం మరియు పోలీసుశాఖలు అమలు చేస్తున్న పలు కీలక సేవలను పరిచయం చేశారు. ముఖ్యంగా శక్తి యాప్ మరియు స్త్రీ రక్ష పోర్టల్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం పొందే విధానాన్ని వివరించారు. ఈ యాప్‌లు మహిళలకు రక్షణగా నిలుస్తాయని, ప్రతి మహిళ వీటిని వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా.... ప్రేమ వివాహాల పేరుతో జరిగే మోసాలు, బాల్య వివాహాల దుష్ప్రభావాలు, మరియు పోక్సో చట్టం (ఖ్రూజూూ ూాఖ్) గురించి సవివరంగా అవగాహన కల్పించారు. చిన్నారులపై జరిగే నేరాలకు ఈ చట్టం కఠినంగా అమలవుతుందని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. సైబర్ నేరాల పెరుగుదల నేపథ్యంలో డిజిటల్ అరెస్ట్ మోసాలు, లోన్ యాప్ మోసాలు వంటి అంశాలపై కూడా ఎస్పీ వివరించారు. గత ఏడాది జిల్లాలో అన్ని రకాల చోరీలలో రూ. 5 కోట్లు సొత్తులు పోగొట్టుకోగా అదే సైబర్ నేరాలలో రూ. 61 కోట్లు పోగొట్టుకోవడం చూస్తే సైబర్ నేరస్తుల మోసాలు ఎలా జరుగుతున్నాయో అవగతమౌతోందన్నారు. అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, మరియు యాప్‌లకు దూరంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.గంజాయి, తదితర మాదక ద్రవ్యాల కట్టడికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. గంజాయి వినియోగం, విక్రయాలు, అక్రమ రవాణా, సాగు లు సమాచారం తెలిస్తే ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు చేరవేయాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ... మహిళా భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా ధైర్యంగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా లేదా వేధింపులకు గురిచేసినా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అంతకు మునుపు... జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఖ్రూూ మరియు ఎమ్మెల్యే శ్రీ అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో పోలీసులు, స్థానికులు, తదితరులు బైకు ర్యాలీ నిర్వహించారు. అర్బన్ పోలీసు స్టేషన్ నుండీ వాల్మీకి సర్కిల్ , టీ సర్కిల్ ల మీదుగా గోవిందరాజుల ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ కొనసాగింది ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రవిబాబు, మహబూబ్ బాషా, పలువురు సి.ఐ లు, ఎస్సైలు మరియు స్థానిక ప్రజలు, మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, మరియు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 8వ పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం మరియు 5 సంవత్సరాల పూర్తి అయిన ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ కార్యక్రమం





**శింగనమల, కదిలించే వార్త, ఏప్రిల్ 23** :ఐసిడిఎస్ శింగనమల ప్రాజెక్టు పరిధిలోని గార్లదిన్నె మండలం పాతకల్లూరు గ్రామంలో ఒకటవ అంగన్వాడి సెంటర్ నందు ఎనిమిదవ పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంలో గర్భవతులు బాలింతలు పోషకాహారం మరియు పిల్లల ఎదుగుదల పట్ల అవగాహన కల్పించడం లో భాగంగా జంక్ ఫుడ్ ఉప్పు మరియు నూనెల అధిక మోతాదులో వాడడం వల్ల జరిగిన నష్టాలు గురించి తెలియజేయడం జరిగింది అదేవిధంగా 80% మెదడు ఎదుగుదల అంశంపై అవగాహన కల్పిస్తూ ప్రతి బిడ్డకు తప్పని సరిగా 1000రోజుల పోషకాహారం తో కూడిన సంరక్షణ అవసరమని తెలియజేశారు పోషకాహారం తీసుకోవడం వల్ల బిడ్డకు మానసిక మరియు శారీరిక ఎదుగుదల మరియు పిల్లలలో ఐదు రకాల అభివృద్ధి మరియు పోషకాహార లోపం వల్ల కలిగే దుష్ప భావాల తెలియ చేయడం జరిగింది అంతేకాకుండా మొబైల్ స్క్రీన్ ఎక్కువ చూడటం వల్ల తల్లులు మరియు పిల్లలకు మానసిక శారీరక సమస్యలు వస్తాయి అని చిన్న వయసులోని ఊబకాయం షుగరు ఏకాగ్రత లోపం చురుకుదనం తగ్గడం ఇలాంటివి కూడా పోషకాహార లోపం వల్ల వచ్చే ప్రమాదం ఉందని పలు రకాల విషయాలపై అవగాహన జరిగింది ఈ కార్యక్రమంలో ..5 సంవత్సరాల పూర్తయిన పిల్లలందరికీ ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ పట్టాలు ఇవ్వడం జరిగింది పాత కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఐదు సంవత్సరాల పిల్లల్ని స్కూల్ కి చేర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు అంగన్వాడి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కడప లోని ఆర్టీసీ ఆసుపత్రిని పరిశీలించిన రీజనల్ చైర్మన్ పూల నాగరాజు

- రీజనల్ చైర్మన్ క్యాంప్ కార్యాలయం నందు ఆర్టిసి పరిధిలోని ఉద్యోగులు, కార్మికులతో గ్రీవెన్స్ నిర్వహించిన పూల నాగరాజు





**కడప జిల్లా, కదిలించే వార్త, ఏప్రిల్ 23 :**



కడప జిల్లా పర్యటనలో భాగంగా కడప ఆర్టీసీ ఆసుపత్రిని ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు పరిశీలించారు. ఆర్టీసీ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందితో చర్చించారు. ఆస్పత్రిలో అన్ని సదుపాయాలు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని ఐసియు, ల్యాబ్, ఫార్మసీ, వార్డులను పరిశీలించారు. రోగులు, వారి అటెండర్లను సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆస్పత్రిలో సదుపాయాలు ఉండాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి సామాగ్రి అవసరమైన వాటిని తన దృష్టికి తేవాలని పూల నాగరాజు సూచించారు. అనంతరం ఆర్టీసీ రీజనల్ క్యాంప్ కార్యాలయం నందు ఉద్యోగులు కార్మికులతో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగులు, కార్మికులు పలు సమస్యలను రీజనల్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రాధాన్యతలవారీగా సమస్యలను పరిష్కరిస్తామని పూల నాగరాజు హామీ ఇచ్చారు.

## కడప నుంచి మైదుకూరు వరకు పల్లె వెలుగు బస్సులో ప్రయాణించిన రీజనల్ చైర్మన్

- స్త్రీ శక్తి పథకం అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్న పూల నాగరాజు
- మైదుకూరు లోని డిపో, గ్యారేజ్, బస్టాండ్ లు పరిశీలన





కడప, కదిలించే వార్త, ఏప్రిల్ 23 :



పల్లె వెలుగు బస్సులో ప్రయాణించి అందరినీ ఆశ్చర్యానికి గురయ్యేలా చేశారు కడప ఆర్టీసీ రీజనల్ చైర్మెన్ పూల నాగరాజు. కడప పర్యటనలో భాగంగా ఉదయం ఏడు గంటలకే కడప నుంచి మైదుకూరు వరకు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో పూల నాగరాజు ప్రయాణించారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం అమలు పనితీరుపై బస్సులోని ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. మైదుకూరులోని ఆర్టీసీ బస్టాండ్, డిపో, గ్యారేజ్, మేనేజర్ కార్యాలయాలను పరిశీలించారు. మైదుకూరు బస్టాండ్ నందు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్యారేజ్ నందు కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార సూచనలను పూల నాగరాజు తెలియజేశారు.


## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు






పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, ఏప్రిల్ 23 :వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఉదయం 10:00 గంటలకు ప్రారం భమైన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ , జాయింట్ కలెక్టర్ ఎం .మౌర్య భరద్వాజ్ , జిల్లా రెవెన్యూ అధికారి విజయసారధి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి సువర్ణ పాల్గొని భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహర్షి సేవలను, ఆదర్శాలను వారు స్మరించుకున్నారు.ఈ వేడుకల్లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి , సహాయ సంక్షేమాధికారులు, వసతి గృహ సంక్షేమాధికారులు,కులసంఘ నాయకులు మరియు జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐసిఐసిఐ బ్యాంక్‌లో శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాల విద్యార్థుల ఎంపిక




అనంతపురం, విద్య, కదిలించే వార్త, ఏప్రిల్ 23 :అనంతపురము పట్టణంలోని శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో బి.ఎస్సి (హానర్స్) హార్టికల్చర్ నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో విశిష్ట ప్రతిభ కనబరిచారు. ఈ రోజు అదే కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఐసిఐసిఐ బ్యాంక్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో "రిలేషన్‌షిప్ మేనేజర్ -- ఫార్మర్ ఫైనాన్స్" పదవికి ఎస్. మాధవ కృష్ణ, కె. నికిత ఎంపికయ్యారు.ఎంపికైన ఈ విద్యార్థులను రాయలసీమ ప్రాంతంలోని ఐసిఐసిఐ బ్యాంక్ బ్రాంచ్‌లలో ఉద్యోగాలకు నియమించనున్నారు. వీరికి సంవత్సరానికి సుమారు రూ. 4,80,000/- వార్షిక ఆదాయం అందనున్నది.వారి కృషి, అంకితభావం కళాశాలకు గౌరవాన్ని తీసుకొచ్చాయని అసోసియేట్ డీన్ డాక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. ప్లేస్‌మెంట్ సెల్ కమిటీ సభ్యులు డాక్టర్ రాజు నాయక్, డాక్టర్ అరవిందతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారిని అభినందించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ కిషోర్ పల్లె కూడా ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్తు

# బీసీ హక్కుల సాధనకై.. అనంతలో 26న 'బీసీ గళం'

- బీసీ గళం పోస్టర్లను ఆవిష్కరించిన వైసీపీ నేతలు
- బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే బీసీ గళం పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తదితరులు





**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 23 :** కూటమి ప్రభుత్వంలో బీసీ వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన అనంతపురం నగరంలోని లలితకళా పరిషత్ లో నిర్వహించనున్న "బీసీ గళం" బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీసీ గళం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, మంగమ్మ, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, పార్టీ , ఇతర బీసీ నాయకులు పాల్గొన్నారు.అనంతరం వైసీపీ జిల్లా అధ్యక్షుడు, అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీ వర్గాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. బీసీల సంక్షేమానికి సంబంధించిన పథకాలను తగ్గించడం, నిధులను సరైన విధంగా కేటాయించకపోవడం వల్ల ఈ వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం బీసీల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చిందని, ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని బీసీలకు న్యాయం చేయాలని అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే ప్రజల తరఫున ఉద్యమాలు చేపట్టేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ సందర్భంగా వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా విద్య, ఉపాధి, ఆర్థిక సహాయం వంటి రంగాల్లో బీసీలకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వ కాలంలో బీసీల అభివృద్ధికి తీసుకున్న చర్యలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించడం లేదని ఆరోపించారు. బీసీలకు సంబంధించిన రిజర్వేషన్లు, కార్పొరేషన్ల ద్వారా ఇచ్చే రుణాలు, సంక్షేమ పథకాల్లో కోతలు పెట్టడం వల్ల ఈ వర్గాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే తన వైఖరిని మార్చుకుని బీసీలకు న్యాయం చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. బీసీల హక్కుల కోసం వైసీపీ ఎప్పుడూ పోరాడుతుందని రమేష్ యాదవ్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో బీసీలకు అడుగడుగునా అన్యాయం జరుగుతోందని, ఈ అన్యాయాన్ని ప్రశ్నిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతలో బీసీ గళం అనే నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని, బీసీలను బ్యాంకుగా చూసుకుంటూ పాలన కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. బీసీ గళం కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి బీసీల సమస్యలను పరిష్కరించే దిశగా పోరాటం చేస్తామని తెలిపారు. బీసీల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి రంగాల్లో బీసీలకు తగిన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు సంబంధించిన కార్పొరేషన్లు బలోపేతం చేసి నిధులు సమృద్ధిగా కేటాయించాలని కోరారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం ఆందోళనకరమని పేర్కొంటూ ప్రభుత్వ విధానాలపై విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిచేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. బీసీల ఐక్యతే తమ బలమని హక్కుల సాధన కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే వైసీపీ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను నిలువునా మోసం చేస్తోందని, బీసీలే పార్టీకి "వెన్నెముక"గా పేర్కొంటూ వస్తున్నప్పటికీ, వాస్తవానికి వారికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆరోపించారు. బీసీల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యల్లో ప్రభుత్వం విఫలమైందని, సంక్షేమ పథకాల అమలులో కూడా వివక్ష చూపుతోందని విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. బీసీలకు హామీ ఇచ్చిన హక్కులు, అవకాశాలు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా బీసీ వర్గాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, వారికి న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం ఎమ్మెల్సీ మంగమ్మ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. బీసీల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పథకాలు నిలిచిపోయాయని, ఉపాధి అవకాశాలు తగ్గాయని, విద్య, సంక్షేమ రంగాల్లో బీసీలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. బీసీ వర్గాల హక్కుల కోసం గళమెత్తే వేదికగా ఈ "బీసీ గళం" సభ నిలవనుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ బహిరంగ సభలో బీసీ వర్గాల సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, మాజీ కార్పొరేటర్లు,జడ్పీ చైర్మన్ గిరిజమ్మ, అనంతపురం నియోజవర్గం పరిశీలకులు బోయ తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేంద్ర,జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ యాదవ్, గౌని నాగన్న, నగర అధ్యక్షుడు చింత సోమశేఖర్ రెడ్డి, మీసాల రంగన్న, చింతకుంట మధు, బీసీ సెల్ నగర అధ్యక్షుడు లక్ష్మన్న, రిలాక్స్ నాగరాజు, ఎద్దుల అమర్నాథ్ రెడ్డి, మలపాటి శ్రీనివాసులు, గోగుల పుల్లయ్య, ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి, గురు శేఖర్ బాబు, పెన్నోబిలేసు, నవీన్ కుమార్, రిజ్వాన్, సైపుల్లా బేగ్, గోగుల రాధాకృష్ణ, కుళ్లాయి స్వామి, కళ్ళు రమేష్, ఇషాక్, తానీషా, రామచంద్ర, జావీద్, థామస్, సతీష్, రమణారెడ్డి, కైలాష్, ఆసిఫ్, వినీత్, రంగయ్య, లబ్బీ రాఘవ, శంకరయ్య, దాసిరెడ్డి, అనిల్ కుమార్ గౌడ్, బెస్త వెంకటేష్, ఏం కిరణ్, అంకె తేజ, దూదు, వెంకట్, బాలాజీ, తలారి గణేష్, వంశీ అంజి, మహిళా నాయకురాళ్లు కృష్ణవేణి, వాసంతి సాహిత్య, హరిత, చంద్రలేఖ, భారతి, హజరబి, కమర్ తాజ్, పార్వతి, రాధా యాదవ్, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అనుకోని వ్యవహారంతో వీరి మట్కాకు మరింత అండ..!

- వీరు రాసే మట్కా ఒక అసాంఘికం..వీరంటే ఊరిలో భయానకం.
- పోలీసుల పూటకో మాటతో వెల్లువవుతున్న అనుమానాలు.
- తాజాగా వీరి పై పోలీసుల నిఘా ప్రక్రియ తో మరింత అయోమయంలో గ్రామస్తులు.
- వీరి మట్కా వ్యవహారాల పై ఒక సారు ఒక మాట... మరో సారు మరో మాట.

**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 23 :** రాయదుర్గం పట్టణ పరిధిలోని ఆర్ బి వంక గ్రామస్తుడు మట్కా బీటర్ లోకయ్య నాయక్ పోలీసులను వాడుకొని పోలీసు శాఖ కీర్తిని దిగజారుస్తున్నారా లేక ఏదైనా సత్సంబంధాలు ఉన్నాయా అన్న వాటి పై ప్రజలలో పలు సందేహాలు నెలకొన్నాయి. ఎన్నో ఏళ్ల నుంచి రాయదుర్గంలో మట్కా డాన్ గా పేరుపొందిన ఘనుడి పై తాజాగా పెద్ద దుమారమే రేగింది. అందుకు స్పందించిన పోలీసులు లోకయ్య నాయక్ పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశామని ఒకమారు. బైండోవర్ చేశామని మరో మారు చెప్పుకొచ్చారు. వీరు నిర్వహించే మట్కా కు సంబంధించి తాజాగా మీరు నివాసం వద్దకు సోదాలకు వెళ్లిన పోలీసులు వారు అందుబాటులో లేరని చెబుతూ.. అక్కడే నిర్వహించిన ఓ గ్రామ సభలో సంబంధిత మట్కా నిర్వాహకుల భార్య లోకయ్య నాయక్ భార్య హాజరు కావడం వెనక ప్రజలలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు వీరి నివాసం వద్ద గ్రామసభ ఏర్పాటు చేయడంతో వీరి నివాసం చుట్టుపక్కల గల ప్రజలు మట్కా బీటర్ల మట్కా నిర్వహణ గుట్టు రట్టు చేస్తే నానా కేసులు పెడతామని బెదిరించిన మాట గుర్తుకు వచ్చి, వీరు పోలీసులకు ఏదైనా సత్సంబంధాలు కలిగి వారి పై వీరంటే భయపడే వాతావరణాన్ని తలపెట్టే ఘనకార్యం ఏమైనా చేశారేమోనని స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు. సంబంధిత పోలీస్ స్టేషన్ లో సిఐ గా విధులు నిర్వహిస్తున్న జయ నాయక్ తన సర్వీసులో చాకచక్యంతో తన విధి నిర్వహణలో తమకంటూ ఒక మార్కును సంపాదించుకున్నారు. అటువంటి ఆయన కళ్ళుగప్పి ఆయన పేరును వాడుకుంటూ ఆర్.బి వంక గ్రామంలో వీరు మట్కా రాసే వ్యవహారాన్ని దాచి పెట్టేందుకు ఇరుగుపొరుగు వారిని తీవ్రభయాందోళనలకు గురి చేస్తున్నారు. ఒక్కసారి మట్కా



డాన్ లోకయ్య నేతృత్వంలో వారి స్వగృహంలో రాసే మట్కా కు సంబంధించి గల ఫోన్ నెంబర్ల కాల్ డేటా, వాట్సాప్ హిస్టరీ, లోకయ్య నాయక్ ఫోన్ పే లావాదేవీల పై పారదర్శకంగా విచారణ జరిపి వీరి పై చట్టపరమైన తగు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వీరి మట్కా తో ఎంతోమంది అమాయక ప్రజల జీవనాధారం వదులుకొని అప్పులు చేసుకుని రోడ్డు మీదకు వచ్చిన దాఖలాలు మరెన్నో. లోకయ్య నాయక్ ఆర్.బి వంక గ్రామంలో తన భార్యతో, రాయదుర్గం పట్టణ శివారులో కనుమ వద్ద ఉండి, రాయదుర్గం కొండ శివారు ప్రాంతాల్లో పేకాట కూడా ఆడడం ఆయన నైజం అని తెలిపారు. నిత్యం ఈయన చుట్టూ ఎంతోమంది అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే మూకల ఉండి ఈ వ్యవహారాలను జరుపుతున్నట్లు రాయదుర్గం పెట్టనానికే జగమెరిగిన సత్యం. ఈయనకు ఈయన చుట్టూ మూకలకు సంబంధిత పోలీస్ స్టేషన్ లో గల స్వేచ్ఛ గాంభీర్యాలు వర్ణనాతీతం. ఏది ఏమైనా రాయదుర్గం పోలీసులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను సహించని వాతావరణాన్ని, మట్కా డాన్ లోకయ్య తన కుటుంబం వక్రబుద్ధితో వాడుకొని పబ్బం గడుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం నెలకొంది.

## కూటమి ప్రభుత్వంలో బీసీ వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన అనంతపురం నగరంలోని లలితకళా పరిషత్ లో నిర్వహించనున్న "బీసీ గళం" బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.







**అనంతపురం, కదిలించే వార్త, ఏప్రిల్ 23 :**

ఈ సందర్భంగా బీసీ గళం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, పార్టీ , ఇతర బీసీ నాయకులు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. బీసీల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పథకాలు నిలిచి పోయాయని, ఉపాధి అవకాశాలు తగ్గాయని, విద్య మరియు సంక్షేమ రంగాల్లో బీసీలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు.బీసీ వర్గాల హక్కుల కోసం గళమెత్తే వేదికగా ఈ "బీసీ గళం" సభ నిలవనుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ బహిరంగ సభలో బీసీ వర్గాల సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వబడుతుందని తెలిపారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



ధర్మవరం, కదిలించే వార్త, ఏప్రిల్ 23 :

ధర్మవరం మార్కెట్ యార్డులోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ గురువారం తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈ త్రైమాసిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈవీఎంల భద్రత విషయంలో రాజీ పడకూడదని, 24/7 పటిష్టమైన నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. గోడౌన్ వద్ద భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం తహసీల్దార్ సురేష్ మరియు వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## లక్ష్మి నరసింహ స్వామి జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్యే అమిలినేని ని ఆహ్వానించిన ఆలయ కమిటీ



కళ్యాణదుర్గం పట్టణం, కదిలించే వార్త, ఏప్రిల్ 23 :అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం కోటలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జయంతి వేడుకలు ఈ నెల 30, మే 01, 02 తేదీల్లో జరగనున్నాయి అందుకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ని ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు

## ధర్మవరం వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సంస్కృతి సేవా సమితి

- వికలాంగుల సంక్షేమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ
- మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమం
- సేవకు ప్రతీకగా నిలుస్తున్న సంస్కృతి సేవా సమితి -- వికలాంగులకు ఉచిత అవయవాలు
- వికలాంగులకు ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి -- హరీష్ బాబు
- అర్హులైన ప్రతి వికలాంగుడికి సేవలు అందేలా కృషి చేయండి -- ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలకు హరీష్ బాబు పిలుపు





ధర్మవరం, కదిలించే వార్త, ఏప్రిల్ 23:-- ధర్మవరం నియోజకవర్గంలోని వికలాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకొని, సంస్కృతి సేవా సంస్థ సౌజన్యంతో, భగవాన్ మహావీర్ వికలాంగ సహాయత సమితి (దీవీఎూా) -- హైదరాబాద్ శాఖ ద్వారా ఉచిత కృత్రిమ అవయవాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు గురువారం ధర్మవరం ఎన్జీవో హోంలో ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పాల్గొని ప్రసంగించారు..... ఈ కార్యక్రమం ఈ నెల 27 మరియు 28 తేదీలలో ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో నిర్వహించబడుతుందని ఆయన వెల్లడించారు. 27వ తేదీన వికలాంగులకు అవసరమైన కృత్రిమ అవయవాల కొలతలు తీసుకోబడతాయని, 28వ తేదీన స్వయంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి చేతుల మీదుగా కృత్రిమ కాళ్లు, చేతులు, ఇతర సహాయక పరికరాలు ఉచితంగా పంపిణీ చేయబడతాయని ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన దీవీఎూా సంస్థ ఇప్పటివరకు లక్షలాది వికలాంగులకు జైపూర్ ఫుట్ సహా అనేక సహాయక పరికరాలను ఉచితంగా అందించి వారికి కొత్త జీవితం ఇచ్చిందని, ఇప్పుడు ఆ సేవలను ధర్మవరం ప్రజలకు అందించడం ఎంతో గొప్ప విషయమని హరీష్ బాబు పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న అర్హులైన వికలాంగులను గుర్తించి, వారికి ఈ అవకాశాన్ని చేరవేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలకు సూచించారు, ప్రస్తుతం రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు ఉన్న నేపథ్యంలో వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజల ఆరోగ్య సంక్షేమం మనందరి బాధ్యత అని హరీష్ బాబు అన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఏరియా ఆసుపత్రి ఆధునీకరణ, మెడికల్ పరికరాల సమీకరణ, సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కోట్ల రూపాయల సహాయం, ఉచిత కంటి శస్త్రచికిత్సలు, మోకాళ్ల ఆపరేషన్లు వంటి అనేక సేవలను ప్రజలకు అందిస్తున్నారని ఆయన వివరించారు. వికలాంగులు సమాజంలో వెనుకబడిపోకుండా వారికి అవసరమైన కృత్రిమ అవయవాలను అందించడం ద్వారా వారు స్వయం సమర్థులుగా మారేలా చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని హరీష్ బాబు పేర్కొన్నారు. కాబట్టి ధర్మవరం నియోజకవర్గంలో కాళ్లు, చేతులు, వేళ్లు లేక ఇబ్బందులు పడుతున్న వారు తప్పనిసరిగా 27వ తేదీన పోతుకుంట ఏరియా ఆసుపత్రికి వచ్చి కొలతలు ఇవ్వాలని, 28వ తేదీన ఉచితంగా కృత్రిమ అవయవాలను పొందాలని ఆయన కోరారు. అదేవిధంగా, ఈ సదుపాయం అవసరమైన వారు ముందుగా 7998256789, 8688466361, 9666869393 నంబర్లను సంప్రదించాలి, అలాగే కృత్రిమ అవయవాలు అవసరం ఉన్నవారు తప్పనిసరిగా ఫోన్ నెంబర్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావలెను సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు మరియు ప్రజల సహకారం ఎంతో కీలకమని, అందరూ భాగస్వాములు కావాలని హరీష్ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయంత్, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ లక్ష్మీనారాయణ, మారుతి కుమార్, శ్రీనివాసులు, హెల్త్ అసిస్టెన్స్, నాలుగు మండలాల ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710